/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
05-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 246
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, గురువారం, తిథి : సప్తమి తె.05.41 వరకు, నక్షత్రం: మృగశిర, సా:07.40 వరకు, వర్జ్యం: ఉ.04.43-06.26 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.06-10.53 వరకు, రాహుకాలం: మ.01.33-03.01 వరకు



చైనా అణు సబ్ మెరైన్‌కు

## ఘోర ప్రమాదం

55 మంది దుర్మరణం

ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన 2

# బీఆర్ఎస్ ఏ క్షణమైనా చీలిపోవచ్చు





కేటీఆర్ కాదు... ఆయన ట్విట్టర్ టిల్లు

మోదీ జనాదరణ తట్టుకోలేక విషం కక్కుతున్నాడు

15 రోజులుగా కేసీఆర్ కనిపించడం లేదు.. ట్విట్టర్ టిల్లు మాయేనా ఇది..?

ప్రధాని మాటలు అక్షరాలా నిజం..

కర్ణాటక ఎన్నికల్లో డబ్బులు పంపింది నిజం కాదా..?

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**కరీంనగర్, అక్టోబర్ 4 (మనం బ్యూరో):** ప్రధాని నరేంద్ర మోడీ కెసిఆర్ భాగోతాన్ని బట్టబయలు చేయడంతో బిఆర్ఎస్‌లో గుబులు మొదలైంది.. ఇదే విషయమై సిఎం విషయంలో చిచ్చురేగింది. ట్విట్టర్ టిల్లు (కెటిఆర్) టివిలు పగులగొడుతున్నాడు. కెసిఆర్ సడ్డకుని కొడుకు సంతోష్‌రావును ఇంటికి రాకుండా చేశారు. ఈ వ్యవహారంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో చర్చ జరుగుతోంది.. ట్విట్టర్ టిల్లు నాయకత్వంలో ఎన్నికలకు వెళితే, తమకు డిపాజిట్లు కూడా రావనే భయం వారికి పట్టుకుంది.. అంటూ బిజె పి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ 15 రోజుల నుండి బయటకు రాకపోవడంపై అనుమానం వస్తోందని, కేటీఆర్ పెడుతున్న ఇబ్బందుల వల్ల ఆయన బయటకు రావడం లేదా అని వ్యాఖ్యానించారు. కెసిఆర్ ను బయటకు తీసుకొచ్చి ప్రెస్ తోనైనా మాట్లాడించాలని, తద్వారా మాకు కన్పించేలా చేయాలని కల్వకుంట్ల కుటుంబాన్ని కోరుతున్నట్లు తెలిపారు. దేశంతో పాటు ప్రపంచ ..మిగతా 2లో



## పసుపు బోర్డు, గిరిజన వర్సిటీకి కేంద్రం ఆమోదం

కృష్ణాజలాల వివాదంపై బోర్డు ఏర్పాటు

ఉజ్వల గ్యాస్ సిలిండర్ ఇక 300 రాయితీ

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 : కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో గిరిజనుల ఉన్నత విద్య కోసం ఈ వర్సిటీని రూ.889.07 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, కిషన్ రెడ్డి సహా పలువురు మీడియాకు వెల్లడించారు. ఉజ్వల పథకం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్‌పై ఇచ్చే రాయితీని రూ.300లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి విధివిధానాలు రూపొందించాలని రెండో కృష్ణా ట్రైబ్యునల్‌కు మంత్రివర్గం విజ్ఞప్తి చేసిందన్నారు. ఈ నిర్ణయం వల్ల 50లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని కిషన్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. కొత్త నిబంధనలు రూపొందించి తమ వాటాను తేల్చాలని తెలంగాణ కోరుతోందన్నారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను ..మిగతా 2లో



సిక్కింను ముంచెత్తిన

## వరదలు

వరదల్లో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతు

**గ్యాంగ్‌టక్, అక్టోబర్ 4:** ఈశాన్య రాష్ట్రం సిక్కింను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. గత రాత్రి కురిసిన కుండపోత వర్షానికి ఉత్తర సిక్కింలోని లాచెన్ లోయలో గల తీస్తా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో వరదలు సంభవించాయి. ఈ వరదల్లో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. వారి కోసం ..మిగతా 2లో



ఔషధాల కొరతతో

## మరణాలా..?

ఆసుపత్రుల్లో మృత్యుఘోషపై బాంబే హైకోర్టు సీరియస్

**ముంబయి, అక్టోబర్ 4 :** మహారాష్ట్ర ఆసుపత్రుల్లో మృత్యుఘోషను బాంబే హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. నాందేడ్‌తోపాటు ఛత్రపతి శంభాజీనగర్ ఆసుపత్రుల్లో వరుసగా రోగులు మృత్యువాతపడటాన్ని సుమోటోగా స్వీకరించింది. చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ ఆరిఫ్ ఎస్ డాక్టర్లతో కూడిన డివిజన్ బెంచ్.. బడ్జెట్‌లో ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంత ..మిగతా 2లో

## రాష్ట్ర ఓటర్లు 3,17,17,389

కొత్త ఓటర్లు17,01,087మంది

6,10,694 మంది ఓటర్ల తొలగింపు

18-19 ఏళ్ల యువఓటర్లు 8,11,640 మంది

119 అసెంబ్లీ నియోజకవర్గాల తుదిఓటర్ల జాబితా విడుదల..

పూర్తి వివరాలు వెల్లడించిన సీఈఓ వికాస్‌రాజ్ 11

పురుషులు 1,58,71,493 మంది

మహిళలు 1,58,43,339 మంది

ట్రాన్స్‌జెండర్లు 2557 మంది

## బతుకమ్మ చీరల పంపిణీ

2017 నుండి ఇప్పటి వరకు 5.81 కోట్ల చీరల పంపిణీ

రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 4(మనం బ్యూరో):** ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ చేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లోని 27వ డివిజన్ ప్రకాష్ నగర్ సెయింట్ జోసెఫ్ పాఠశాల, 22వ డివిజన్ చర్చ్ కాంపౌండ్ కమ్యూనిటీ హాల్, ఎన్ఎస్పీ క్యాంప్ లోని డిపిఆర్సీ భవన సమావేశ హాల్ నందు బుధవారం మహిళలకు ..మిగతా 11లో



## సీఎం కేసీఆర్ రైతుల ఉక్కు కవచం

సీఎం కేసీఆర్‌తో రైతుల కళ్లలో వెలుగులు

రూ.300 కోట్లతో నిర్మించే పామాయిల్ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్

రెండు దశాబ్దాల నిర్మల్ వాసుల కల

సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాకారం...

శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఎత్తిపోతల పథకం రైతులకు అంకితం

**నిర్మల్, అక్టోబర్ 4 (మనం న్యూస్):** ఒకప్పుడు సాగునీళ్ల కోసం రైతులు తన్నుకునే పరిస్థితి ఉండే.. కాల్వలపై పెట్టిన మోటార్లను కాంగ్రెస్ పాలనలో అధికారులు కాల్వలో తన్నిన పరిస్థితి.. విద్యుత్ వైర్లను కోసేసిన పరిస్థితి. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కాల్వలపై మోటార్లు పెట్టి.. బ్రహ్మాండంగా నీళ్లు పారించుకుంటున్నారు. ఇవాళ మనకు కేసీఆర్ ధైర్యం. రైతు రక్షణ కవచం మన ..మిగతా 2లో

## కేసీఆర్ నోరు విప్పాలి



మోదీ చెప్పింది నిజమో కాదో చెప్పాలి

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను అరెస్టు చేయొద్దని అడిగిన విషయం ప్రధాని చెప్పలేదు

ఇప్పుడు ఎంఐఎం విధానమేంటో స్పష్టం చేయాలి

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్):** నిజామాబాద్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన విషయాలు వాస్తవమో కాదో సీఎం కేసీఆర్ చెప్పాలని టీపీసీసీ చీఫ్ ఎ.రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మోదీ మాటలతో బీజేపీ, బీఆర్ఎస్‌ల బంధం నిజమని తేలిందన్నారు. ఆ రెండు పార్టీలతో పాటు ఎంఐఎం కూడా కలిసి లోక్‌సభ ఎన్నికల కోసం సీట్ల పంపకాలు పూర్తి చేసుకున్నాయని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్లో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవ హారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ ..మిగతా 2లో

## ప్రతి క్షణం పోరాడతాం



ఇంతకాలం అజ్ఞాతంలో ఉన్నాం.. మళ్లీ చైతన్యం తెస్తాం

తెలంగాణలో టైం వచ్చింది..

ఓట్ల కోసం ఇక్కడ ఎన్టీఆర్ జపం

సినిమా వాళ్లు స్పందించకపోతే ఐ డోంట్ కేర్

నందమూరి బాలకృష్ణ 2



కుల్గామ్‌లో

## ఎన్‌కౌంటర్..

ఇద్దరు ఉగ్రవాదులు హతం

అనుమానిత ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు మూడు రోజులుగా గాలింపు

ఉగ్రవాదులు ఎదురు కాల్పులు జరపడంతో ఇద్దరు ఆర్మీ సిబ్బందికి గాయాలు

**జమ్మూ, అక్టోబర్ 4 :** జమ్మూ కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు ఇద్దరు ఉగ్రవాదుల్ని హతమార్చాయి. మృతదేహాలను ..మిగతా 2లో

### మంచిమాట

తనని తాను
వశపరచుకోగలిగిన మనిషిని
దేవతలు సైతం ప్రభావితం
చేయలేరు, అతని
విజయాలను వారు
అపజయాలుగా మార్చలేరు..

శుభోదయం

## కానిస్టేబుల్ తుది ఫలితాల వెల్లడి

మొత్తం పోస్టులు16,604..

ఎంపిక చేసింది 15,750

ఎంపికైన అభ్యర్థుల వివరాలు నేడు టీఎస్ఎల్పిఆర్బీ వెబ్‌సైట్‌లో

ఈనెల 12,13 తేదీల్లోఅటెస్టేషన్ ఫారం సమర్పించాలి 2



## కేసీఆర్ నైజం బయటపడింది

కేసీఆర్ రెండు నాలుకల ధోరణికి మోదీ మాటలే నిదర్శనం

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్): నిజామాబాద్ ప్రజా గర్జన సభలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యల అనంతరం బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. ఇరు పార్టీలకు చెందిన అందరూ నేతలు దీనిపై స్పందిస్తున్నారు. తాజాగా మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన కామెంట్లకు హుజురాబాద్ ..మిగతా 2లో

## పసుపు బోర్డు, గిరిజన వర్సిటీకి కేంద్రం ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

దృష్టిలో ఉంచుకుని జలాల పంపిణీ చేయాలన్నారు. కేంద్రం నిర్ణయంతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఉజ్వల పథకం కింద పేదలకు సరఫరా చేసే వంట గ్యాస్ సిలిండర్‌పై ప్రస్తుతం కేంద్రం రూ.200ల చొప్పున రాయితీ ఇస్తుండగా.. తాజాగా దాన్ని 300లకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్ మార్కెట్ ధర రూ.903 ఉండగా.. ఉజ్వల లబ్ధిదారులు రూ.703 చొప్పున చెల్లిస్తున్నారు. తాజాగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఇకపై ఆ లబ్ధిదారులంతా సిలిండర్‌కు రూ.603 చొప్పున చెల్లిస్తే చాలు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం సమావేశం అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. తెలుగురాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీపై కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ కేంద్రం తీర్మానం చేయడం గమనార్హం.

## ఔషధాల కొరతతో మరణాలా..?

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించింది? పెట్టిన ఖర్చు..? తదితర వివరాలు తెలపాలని అడ్వకేట్ జనరల్ను ఆదేశించింది. గత మూడు రోజులుగా మహారాష్ట్రలోని ప్రభుత్వాసుపత్రుల్లో మృత్యు ఘోష వినిపిస్తోంది. నాందేడ్ ఆసుపత్రిలో 31 మంది, ఛత్రపతి శంభాజీనగర్లోని ఆసుపత్రిలో 18 మంది చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. గంటల వ్యవధిలో పదుల సంఖ్యలో రోగులు మృత్యువాతపడటం రాష్ట్రాన్ని కలవరపాటుకు గురిచేసింది. ఈ వ్యవహారంపై మోహిత్ ఖన్నా అనే న్యాయవాది బాంబే హైకోర్టుకు లేఖ రాశారు. దానిని పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం.. ఓ పిటిషన్ దాఖలు చేయాలని, తద్వారా ఆదేశాలు జారీ చేస్తామని చెప్పింది. ఆసుపత్రుల్లో ఖాళీలు, ఔషధాల లభ్యత, ప్రభుత్వం ఖర్చుచేస్తున్న నిధులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని సూచించింది. మధ్యాహ్నం (బుధవారం) సెషన్లో ఇదే అంశాన్ని ప్రస్తావించిన బాంబే హైకోర్టు.. ఈ ఘటనను సుమోటోగా స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది. ఆసుపత్రి పడకలు, సిబ్బంది, అత్యవసర ఔషధాల కొరత ఉన్నట్లు వైద్యులు చెప్పడాన్ని తీవ్రంగా పరిగణించింది. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై శుక్రవారం విచారణ జరుపుతామని.. ఆలోపు వివరాలన్నీ తమ ముందు ఉంచాలని ఆదేశించింది. మరోవైపు ఆసుపత్రుల్లో వరుస మరణాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పూర్తిస్థాయి విచారణ జరిపిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఎం ఏక్నాథ్ శిందే ఇప్పటికే ప్రకటించారు. అయితే, అసుపత్రుల్లో సిబ్బంది, ఔషధాల కొరత ఉందనివస్తోన్న వార్తలను ఆయన తోసిబుచ్చారు.

## కుల్గామ్‌లో ఎన్‌కౌంటర్..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి హతమైన ఉగ్రవాదుల మృతదేహాలను వెలికితీస్తున్నారు. ద కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అందుకు సంబంధించిన మరింత సమాచారం తెలియజేస్తామని కశ్మీర్ పోలీస్ జోన్ ట్విటర్లో (ఎక్స్) పోస్టు చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదిలికను పసిగట్టే క్రమంలో భాగంగా బుధవారం ఉదయం భద్రతా బలగాలు కుల్గాం జిల్లాలోని పలు ప్రాంతాలను జల్లెడ పట్టాయి. ఈ క్రమంలో తారసపడిన ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. కుల్గాంలోని కుజ్జర్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. పోలీసులు, భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని' కశ్మీర్ జోన్ పోలీసు విభాగం వెల్లడించింది. రాజౌరీ జిల్లా కలకోటె అటవీ ప్రాంతంలో దాక్కున్న అనుమానిత ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు మూడు రోజులుగా గాలిస్తున్నాయి. సోమవారం ఉగ్రవాదులు ఎదురు కాల్పులు జరపడంతో ఇద్దరు ఆర్మీ సిబ్బంది గాయపడ్డారు. దాంతో ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, నిఘా పరికరాలను అందుకోసం వినియోగిస్తున్నారు.

## సిక్కింను ముంచెత్తిన వరదలు

(మొదటిపేజీ తరువాయి)

గాలింపు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తర సిక్కింలోని లొనాక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో తీస్తా నదిలో నీటి మట్టం ఒక్కసారిగా పెరిగింది. అదే సమయంలో చుంగ్‌థాంగ్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడంతో పరిస్థితి తీవ్రతరమైంది. దిగువ ప్రాంతంలో నీటిమట్టం 20 అడుగుల మేర పెరిగింది. దీంతో అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ వల్ల వరదలు వెల్లువెత్తాయి. సింగ్టామ్ సమీపంలోని బర్దంగ్ వద్ద పార్క్ చేసిన ఆర్మీ వాహనాలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఇందులో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. గల్లంతైన సిబ్బంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆకస్మిక వరదల వల్ల లాచెన్ లోయ వెంబడి ఉన్న అనేక ఆర్మీ స్థావరాలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. నది పొంగి ప్రవహించడంతో తీస్తా నదిపై ఉన్న సింథమ్ ఫుట్ బ్రిడ్జి కూలిపోయింది. ఆకస్మిక వరదలతో రాష్ట్రంలోని చాలా రోడ్లు, వంతెనలు ఎక్కడికక్కడ కొట్టుకుపోయాయి. దీంతో అప్రమత్తమైన సిక్కిం ప్రభుత్వం బుధవారం రాష్ట్రంలో హై అలర్ట్ ప్రకటించింది. భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తీస్తా నది సమీప ప్రాంతానికి వెళ్లొద్దని హెచ్చరించింది. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది.

## చైనా అణు సబ్ మెరైన్‌కు ఘోర ప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4: అణు శక్తితో పనిచేసే చైనా సబ్ మెరైన్ '093- 417' ఘోర ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో జలాంతర్గామిలో ఉన్న 55 మంది సబ్ మెరైన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన ఆగస్టులోనే జరిగినా.. చైనా ఇప్పటి వరకు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. బ్రిటన్ ఇంటెలిజెన్స్ వర్గాల నివేదికల ఆధారంగా డైలీ మెయిల్ ఈ ప్రమాదంపై కథనాన్ని ప్రచురించింది. అమెరికా నేవీ వర్గాలు ఈ జలాంతర్గామి ప్రమాదం గురించి ఆగస్టులోనే సమాచారం వెల్లడించాయని డైలీ మెయిల్ తెలిపింది. ఈ ప్రచారాన్ని చైనా, తైవాన్ తోసిపుచ్చాయని పేర్కొంది. కానీ, ఈ ప్రమాద విషయాన్ని తాజాగా బ్రిటన్ సబ్ మెరైనర్లు సైతం ధ్రువీకరించినట్లు డైలీ మెయిల్ కథనం స్పష్టం చేసింది.

# సీఎం కేసీఆర్ రైతుల ఉక్కు కవచం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నిర్మల్ నియోజకవర్గంలో నిర్మల్ నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో రూ.714 కోట్లతో చేపట్టిన కాళేశ్వరం ప్యాకేజీ 27 (లక్ష్మీ నర్సింహాస్వామి ఎత్తిపోతల పథకం)ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. పోచంపాడ్ వద్ద రూ.300 కోట్లతో నిర్మించే పామాయిల్ పరిశ్రమ నిర్మాణానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు ఎస్సారెస్పీ ఎండిపోయి ఆగమయ్యేది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. మనం రివర్స్ పంపింగ్ చేపట్టిన తర్వాత ఎస్సారెస్పీ నిండుకుండలా మారింది. సముద్రంలాగా కనబడుతుంది. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైంది. సాగునీటి విషయంలో కష్టాలు తప్పాయి.. కాబట్టి ఓటు వేసే ముందు రైతులు ఆలోచించాలి. 24 గంటల కరెంట్ వస్తుందంటే.. రైతుబంధు తీసుకొని ధైర్యంగా వ్యవసాయం చేస్తున్నాడంటే అందుకు కేసీఆర్ కారణం. రైతుబీమాతో రైతుల కుటుంబాలను ఆదుకుంటున్నాం. అదే విధంగా కేసీఆర్ వడ్లను కొంటున్నాడు. నరేంద్ర మోదీ కొన్నా కొనకపోయినా.. నష్టమొచ్చినా భరిస్తాడనే విశ్వాసం, నమ్మకం రైతులకు ఏర్పడిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. రూ.300 కోట్లతో పామాయిల్ పరిశ్రమకు శంకుస్థాపన చేశామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పామాయిల్‌ను మన దేశంలో 75శాతం మంది ఉపయోగిస్తున్నారు. మనం వినియోగించే పామాయిల్‌ను ఇండోనేషియా, మలేషియా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. వరి ధాన్యం ఉత్పత్తిలో హర్యానా, పంజాబ్‌ను అధిగమించిపోయాం. కాబట్టి అందరూ వరి ధాన్యం పండించకుండా ఉండేందుకు



ఆయిల్ పామ్ పంటలను ప్రోత్సహిస్తున్నాం. ఇక్కడ తయారయ్యే పామాయిల్‌ను భారతదేశానికి పంపాలనే ఉద్దేశంతో ఇక్కడ ఫ్యాక్టరీ పెట్టుకుంటున్నాం. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకోవచ్చు. వరి కాకుండా ఏ ఇతర పంటలైనా వేసుకోవచ్చు. గెలలు వచ్చే వరకు అంటే మూడు నాలుగేండ్ల వరకు అంతర్ పంటలు పండించుకోవచ్చు. నిర్మల్, ఆదిఅలాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల రైతులు పండించిన ఆయిల్ పామ్ పంటను ఈ ఫ్యాక్టరీ వాళ్లు కొని ప్రాసెస్ చేస్తారు. 35 ఏండ్ల వరకు ఢోకా లేదు. నెలకు జీతం తీసుకున్నట్టే రూ.12 వేలు బ్రహ్మాండంగా నెల నెల ముడుతాయి. అప్పుడప్పుడు ఎక్కువ కూడా రావొచ్చు. సంవత్సరానికి ఎకరానికి లక్షన్నర ఆదాయం ఆయిల్ పామ్ రైతులకు వచ్చే అవకాశం ఉంది. ఆయిల్ పామ్ పంటకు కోతులు, పందుల బెడద ఉండదు. ఈ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక పిల్లలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలో వ్యవసాయం పండుగ అయింది అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ ఏ క్షణమైనా చీలిపోవచ్చు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాప్తంగా మోడీకి పెరుగుతోన్న ఛరిష్మాను తట్టుకోలేక కెటిఆర్ విషం కక్కుతున్నారన్నారు. ఆయన భాషను చూసి యావత్ రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆయన నాయకత్వంలో పోటీ చేసేందుకు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కెటిఆర్‌ను సిఎం చేయాలనే విషయం బిఆర్ఎస్ నేతలే భరించలేదని, ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఏ క్షణాన్నైనా చీలడం ఖాయమని జోస్యం చెప్పారు. కేసీఆర్ సీఎం కాకముందు ఆ కుటుంబం ఆస్తి ఎంత? సీఎం అయ్యాక ఎన్ని రెట్లు పెరిగాయో బహిరంగంగా వెల్లడించే దమ్ముందా? అని బండి సంజయ్ సవాల్ విసిరారు. బీజేపీని దెబ్బతీయడానికి ఇతర రాష్ట్రాల్లో వేల కోట్లు పెట్టుబడులు పెట్టే స్థాయికి కేసీఆర్ వచ్చారని ఆరోపించారు. జాతీయ స్థాయి సీనియర్ పాత్రికేయుడు కూడా ఈ విషయాన్ని వెల్లడించిన మాట వాస్తవం కాదా? దీనిపై చర్చించే దమ్ముందా? అని ప్రశ్నించారు. కర్నాటక ఎన్నికల్లో వందల కోట్లు పంచింది నిజం కాదా? ఇతర రాష్ట్రాల నుండి వచ్చే నాయకులను స్పెషల్ ఫ్లైట్‌లో తీసుకొచ్చి డబ్బు సంచులు ఇచ్చింది నిజం కాదా? ఇంత డబ్బు మీకు ఎక్కడి నుండి వచ్చింది? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు బిఆర్ఎస్‌ది ఏ కూటమని, 2009 ఎన్నికల ఫలితాలు రాకముందు పిలువని పేరంటానికి వెళ్లినట్లు ఎన్డీఏ ర్యాలీలో కెసిఆర్ ఎందుకు పాల్గొన్నారో..? కెటిఆర్ సమాధానమివ్వాలన్నారు. బిజెపి ఏ కులానికి, మతానికి వ్యతిరేకం కాదని బండి స్పష్టం చేశారు. మజీద్‌లు, దర్గాలకు నిధులు కేటాయిస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, దేవాలయాల్లో దూప దీప నైవేద్యాలకు ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించానని, ఇది ముస్లిం మతానికి వ్యతిరేకం కాదన్నారు. ట్రిపుల్ తలాఖ్ రద్దు చేసిన తరువాత ముస్లిం మహిళలు బిజెపికి మద్దతిస్తున్నారని, బీఆర్ఎస్‌ను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. వాస్తవాలు మాట్లాడితే ఓర్వలేని ఎంఐఎం, బిఆర్ఎస్ నేతలు తమ ఇంటిపైకి, ఆఫీస్ పైకి దాడి చేయించడానికి వస్తున్నారన్నారు. మేం భయపడేటోళ్లం కాదు బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేసి గెలవలేక ఎంఐఎంకు డబ్బులిచ్చి వాళ్లతో కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, ఎంఐఎంలు రెచ్చిపోతే ఊరుకునే పార్టీ బీజేపీ కాదని.. కరీంనగర్‌లో బీజేపీ లేకపోతే బీఆర్ఎస్ సపోర్ట్‌తో ఎంఐఎం కరీంనగర్ మొత్తాన్ని కబ్జా చేసి అరాచకాలకు పాల్పడే ప్రమాదముందని, ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.

# కానిస్టేబుల్ తుది ఫలితాల వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్): పోలీస్ కానిస్టేబుళ్ల ఎంపికకు సంబంధించిన తుది ఫలితాలు వెలువడ్డాయి. అన్ని పరీక్షల అనంతరం పోలీస్కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారి వివరాలు గురువారం ఉదయం టీఎస్ఎల్పీఆర్బీ వెబ్సైట్లో ఉంచుతామని తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామకబోర్డు (టీఎస్ఎల్పీఆర్బీ) వెల్లడించింది. మొత్తం 13 కేటగిరీల్లో 16,604 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడగా, దరఖాస్తు చేసుకున్న వారిలో 15,750 మందిని ఎంపిక చేసినట్టు టీఎస్ఎల్పీఆర్బీ చైర్మన్ వీవీ.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైనవారిలో 12,866 మంది పురుషులుకాగా, 2,884 మంది మహిళలు ఉన్నారు. ఈ ఏడాది జూన్ 3, 4 వారాల్లో రాష్ట్రంలోని 18 కేంద్రాల్లో నిర్వహించిన సర్టిఫికెట్ వెరిఫికేషన్లో భాగంగా అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, స్థానికత, వయసు మినహాయింపు, ఇతర అంశాలు పరిశీలించామని, దీంతోపాటు శారీరక సామర్థ్య పరీక్ష, ట్రేడ్ టెస్టు, తుది రాత పరీక్ష అనంతరం అన్నింటిని పరిగణనలోకి తీసుకొని వీరిని ఎంపిక చేసినట్టు ఆ ప్రకటనలో శ్రీనివాసరావు తెలిపారు. కోర్టు కేసులు, ఇతర సాంకేతిక కారణాలతో 854 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయలేదు.

**అటెస్టేషన్ ఎలా చేయాలంటే...!**

బోర్డు వెల్లడించిన ప్రకారం తుది ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థులు ఆన్లైన్లో అటెస్టేషన్ ఫారం తీసుకోవాలి. టీఎస్ఎల్పీఆర్బీ వెబ్సైట్లో అభ్యర్థుల లాగిన్లో ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వెబ్ టెంప్లేట్ రూపంలో ఈ ఫారంలు అందుబాటులో ఉంటాయి. వీటిని డిజిటల్గా పూర్తిచేసిన తర్వాత పీడీఎఫ్ రూపంలో మూడు సెట్లు ప్రింట్లు ఏ4 సైజు పేపర్‌పై ఒకవైపు మాత్రమే తీసుకోవాలి.

ఇలా తీసుకున్న మూడు సెట్లపై అభ్యర్థులు సంతకాలు చేసి, రెండు పాస్‌పోర్టు ఫొటోలు అతికించి, గెజిటెడ్ ఆఫీసర్‌తో ధ్రువీకరణ సంతకం తీసుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను పొందుపరిచి ఈనెల 12,13 తేదీల్లో నిర్దేశిత కేంద్రాల్లో సమర్పించాలి.

సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్లు ఈనెల 12న ఎస్పీ/ కమిషనర్ కార్యాలయాల్లో, ఎస్పీఎఫ్, ఎస్ఏఆర్, మెకానిక్, ట్రాన్‌పోర్టు (హెచ్‌ఓ) కానిస్టేబుళ్లు ఈనెల 13న హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ కార్యాలయంలో, మిగిలిన అభ్యర్థులు 13న ఆయా జిల్లాల ఎస్పీ, పోలీస్ కమిషనర్ కార్యాలయాల్లో అటెస్టేషన్ ఫారంలు సమర్పించాలి.

**సందేహాల నివృత్తికి అవకాశం**

తుది రాత పరీక్షలు క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఎంపిక ప్రక్రియలో సందేహాలు, వాటిని నివృత్తికి పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు అవకాశం కల్పించింది. ఈనెల 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్లో అభ్యర్థుల లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తెలంగాణ స్థానికులైన ఎస్సీ, ఎస్టీలు రూ.1000, ఇతరులు రూ.2000 ఫీజు చెల్లించాలి. కేవలం ఆన్లైన్ ద్వారానే ఎంపిక ప్రక్రియకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేసుకోవాల్సి ఉంటుందని, ఎలాంటి వ్యక్తిగత వినతులకు అవకాశం లేదని బోర్డు స్పష్టం చేసింది.

## కేసీఆర్ నైజం బయటపడింది

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. మోదీపై విమర్శలు కేసీఆర్ రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నైజం ఇప్పుడు పూర్తిగా బయటపడిందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేసీఆర్ గజకర్ణ, గోకర్ణ విద్యలు ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ప్రారంభానికి వచ్చిన మోదీనీ ఆనాడు కేసీఆర్ పొగిడారని తెలిపారు. పన్ను ఆదాయంతో రాష్ట్రాల వాటా పెంచారని మోదీని కేసీఆర్ పొగిడినట్లు గుర్తు చేశారు. కేసీఆర్ ఏ విషయాన్నైనా ప్రజలను నమ్మించే నైపుణ్యవంతుడని ఎద్దేవా చేశారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని బీజేపీ మేనిఫెస్టోలో పెట్టలేదు కానీ రైతుల సంక్షేమం కోసం మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని కేంద్రం పునఃప్రారంభించిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కేంద్రం బియ్యం ఇస్తే మోదీ ఫొటో పెట్టకుండా.. కేసీఆర్ ఫొటో పెట్టుకున్నారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. తెలంగాణ ప్రజల గుండెల్లో మీ ఫొటో ఉండదు.. వారిలో చిర స్థాయిలో నిలిచిపోయేది ప్రధాని మోదీ మాత్రమేనన్నారు. గహలక్ష్మి పథకంలో భాగంగా ఇళ్లు మంజూరు అవుతాయా.. డబ్బులు వస్తాయా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ మాటలు నమ్మితే మోసపోతారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్రానికి ప్రధాని వస్తే టూరిస్ట్ అంటున్నారు.. కానీ వీరు మాత్రం బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ ఇతర రాష్ట్రాల్లో తిరుగుతున్నారని దుయ్యబట్టారు. ప్రగతిభవన్ వారికి అధికారిక నివాసం, పార్టీ కార్యాలయం కాదని అందులో ఇతర రాష్ట్రాల వారికి కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. మంత్రి కేటీఆర్ ప్రధానిని చీటర్ అన్నారు.. కానీ ఇచ్చిన హామీలను విస్మరించిన వారు పెద్ద చీటర్ అంటూ ఈటల హితవు పలికారు. దళిత ముఖ్యమంత్రి, దళిత బంధు, మూడెకరాల భూమి ఇస్తామని చెప్పింది ఎవరు అంటూ ప్రశ్నించారు. మీకే నిఘా వ్యవస్థ ఉంటే.. ప్రధానికి ఉండదా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఏ ఆధారాలు లేకుండా మాట్లాడరని... సమయం వచ్చినప్పుడు అన్ని బయటపడతాయని వివరించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఎగురవేస్తుందని.. కేసీఆర్ ఇక ఫామ్ హౌస్ కే పరిమితం అవక తప్పదని ఈటల జోస్యం చెప్పారు.

## ఆర్‌టిసి ఉద్యోగులకు శుభవార్త

**4.8 శాతం డిఏతో కలిపి వేతనం చెల్లింపు**

హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఉద్యోగులకు 4.8 శాతంతో డీఏను మంజూరు చేసింది. అక్టోబర్ వేతనంతో కలిసి డీఏ చెల్లించనున్నది. అలాగే, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న తొమ్మిది డీఏలను సైతం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి.. గవర్నర్ ఆమోదం కోసం పంపిన ప్రభుత్వం.. తాజాగా డీఏ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రతి క్షణం పోరాడతాం

హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్): తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలుపెట్టారని హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ కార్యకర్తలతో బాలకృష్ణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై సినిమా వాళ్లు స్పందించకపోవడాన్ని పట్టించుకోనని స్పష్టం చేశారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయి. ఈ ఎన్నికల సమయంలో ఏపీలో జరిగిన పరిణామాలు, చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి ఇక్కడ కలిసి వస్తుంది. బాబు నిజాయితీ గురించి అందరికీ తెలిసిందే. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారు. రిమాండ్లోకి తీసుకున్నాక సెక్షన్లు చెబుతున్నారు. ప్రతిఒక్కరూ బాబు అరెస్టుని ఖండిస్తున్నారు. బాబు అరెస్టును మూడు రోజుల నుంచి ఖండిస్తున్నారు. కేవలం ఓట్ల కోసం ఇక్కడ ఎన్టీఆర్ జపం చేస్తున్నారు. ఇంతకాలం తెలంగాణలో టీడీపీ అజ్ఞాతంలో ఉంది.. ఇప్పుడు మళ్లీ చైతన్యం వస్తోంది. రాజకీయ లబ్ధి కోసం కాకుండా తెలుగు వారి గౌరవం కోసం పని చేద్దాం. తెలంగాణలో టైం వచ్చింది.. కేసులకు అరెస్టులకు భయపడం. న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉంది. ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాం. ఐటీ ఉద్యోగులు హైదరాబాద్‌లో ఉద్రిక్త సృష్టిస్తున్నారని అనడం సరి కాదు. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయించుకున్నాం. ఇప్పుడు టైం వచ్చింది. తప్పకుండా టీడీపీ జెండా తెలంగాణలో రెపరెపలాడుతుంది. తెలంగాణలో అంతా మసిపూసి మారెడుకాయ చేస్తున్నారు. పార్టీ పునర్వైభవానికి ప్రతి క్షణం పోరాడతాం. పొత్తుల గురించి చంద్రబాబు నిర్ణయిస్తారు. తెలంగాణలో టీడీపీ లేదు అన్న వారికి మెమెంటో చూపిస్తాం

**కేంద్రం హస్తం ఉందో లేదో అవగాహన లేదు**

ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తుంది. ప్రజా సంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం అక్కడ నడుస్తుంది. 17ఏ లేకుండా చంద్రబాబును ఎలా అరెస్టు చేశారు అనేదే ప్రశ్న. మాకు ఈ విషయంలో కేంద్రం హస్తం ఉందో లేదో అవగాహన లేదు. అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయం. కేంద్రం కల్పించుకోవాల్సిన అవసరం ఉన్న సమయంలో వారు మాట్లాడకపోవడం వారి విజ్ఞతకే వదిలేయాలి. బీజేపీ అధ్యక్షురాలిగా మా అక్క పురందేశ్వరి ఉన్నారు. ఆమెతో టచ్‌లో ఉన్నాం. తప్పకుండా కేంద్రాన్ని ఈ విషయంపై కలుస్తా. సినిమా వాళ్లు స్పందించక పోవడం కూడా నేను పట్టించుకోను. ఎన్టీఆర్ స్పందించకపోతే ఐ డోంట్ కేర్. రోజా లాంటి వల్ల స్పందనపై మౌనంగా ఉండటమే మేలు. బురద మీద రాయి వేస్తే మన మీదే పడుతుంది అని బాలకృష్ణ పేర్కొన్నారు.

## కేసీఆర్ నోరు విప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, అంజన్‌కుమార్‌యాదవ్‌తో కలిసి రేవంత్ మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ మూడు పార్టీల మధ్య పొత్తు కుదిరిందని, బీఆర్ఎస్ 7, బీజేపీ 9, ఎంఐఎం 1 స్థానంలో పోటీ చేసేలా సీట్ల సర్దుబాటు కూడా జరిగిందన్న విషయాన్ని బీఆర్ ఎస్ ఎంపీ ఒకరు తనతో చెప్పారని వెల్లడించారు. 'బీజేపీ, బీఆర్ ఎస్ ఒక్కటే. వారిది గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ. అలాంటి వారికి అస దుద్దీన్ ఎలా మద్దతిస్తారు? ఎంఐఎం ఎవరివైపు నిలబడుతుంది. బీజేపీతో దోస్తీ కడుతున్న బీఆర్ఎస్తోనా? బీజేపీ, బీఆర్ఎస్లను ఓడించాలనుకునే కాంగ్రెస్తోనా?' అసద్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ అధిష్టానం మోదీనే.. ఎన్డీయేలో కలుస్తానని, కొడుకును సీఎం చేస్తానని తన వద్దకు వచ్చి కేసీఆర్ చెప్పారని మోదీ నిజామాబాద్ సభలో ప్రస్తావించడాన్ని రేవంత్రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్కు నీళ్లు అంటే కవిత కన్నీళ్లు, నిధులు అంటే దోపిడీ సొమ్ము, నియామకాలు అంటే కొడుకును సీఎం చేయడం గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను అరెస్టు చేయొద్దని కేసీఆర్ అడిగిన విషయాన్ని, బీఆర్ఎస్ ఆదేశాలతోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చారన్న విషయాన్ని కూడా మోదీ చెప్పాల్సిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ దోపిడీలో బీజేపీకి వాటాలు వెళుతున్నాయి కాబట్టే మోదీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

## కారెక్కిన నందికంటి

**నందికంటి చేరికతో గులాబీ పార్టీకి మరింత ఊపు**

**సమీపంలోనూ కనిపించని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఉనికి**



హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్): గత పదేళ్లలో ఊహించని రీతిలో జరిగిన అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే గులాబీ పార్టీ బలగం.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి తోడైన అదనపు బలం.. వెరసి మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారింది. వాస్తవానికి తెలంగాణ ఏర్పాటు నుంచి నియోజకవర్గ ప్రజలు గులాబీ జెండానే ఆదరిస్తూ వస్తున్నారు. అభ్యర్థి ఎవరైనా సరే.. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదిస్తున్నారు. దీంతో తాజా ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ విజయబావుటా ఎగురవేసి హ్యాట్రిక్ సాధించడం ఖాయంగా కనిపిస్తున్నది. మేడ్చల్-మల్కాజిగిరి నియోజకవర్గం ఆది నుంచి బీఆర్ఎస్‌కు అండగా ఉన్నది.

## మీరు సంపాదించింది మొత్తం ఖర్చు పెట్టిస్తా

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్): చంద్రబాబుని అరెస్ట్ చేస్తే ఇక్కడ ర్యాలీ చేయొద్దు అని అంటున్నారని మండిపడ్డారు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. మీరు మాత్రం కార్లతో ర్యాలీగా పక్క రాష్ట్రాలకి వెళ్లొచ్చా అని ఆయన ప్రశ్నించారు. మీ పార్టీకో న్యాయం.. మాకో న్యాయమా.. అని ఆయన అన్నారు. మీ పార్టీలో ఉంటే కేసులు ఉండవ పార్టీ మారితే తెల్లారే కేసులు పెడుతారని, ఇన్ని రోజులు మీరు సంపాదించింది మొత్తం ఖర్చు పెట్టిస్తానన్నారు మైనంపల్లి. మైనంపల్లి అనేటోడు భయపడి పారిపోయేటోడు కాదని, కొందరు నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. డబ్బుల సంచులతో హైదరాబాద్ నుంచి వస్తున్నానని చెబుతున్నారని, మాతో ఎవ్వరు తిరిగిన దళిత బంధు, రైతు బంధు ఇవ్వమని భయపెడుతున్నారన్నారు. తెలంగాణలో కొన్ని నియోజకవర్గాలు అమెరికాలాగా ఉన్నాయి.. మిగతా నియోజకవర్గాలు ఎందుకు లేవని, మెదక్, దుబ్బాక, నర్సాపూర్ నియోజకవర్గాలు ఎందుకు అభివృద్ధి చెందట్లేదన్నారు.

## మంత్రి తీరు బాధాకరం

- ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉంటే నిధులివ్వరా..?
- రాబోయే రోజుల్లో మేమేంటో చూపిస్తాం
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 04, మనం న్యూస్ః గౌరవప్రదమైన మంత్రి పదవిలో ఉండి సిద్దిపేటకు రైలొచ్చినా శుభ సందర్భంలో హుందాగా వ్యవహరించాల్సిందిపోయి ఆయన వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని, రాబోయే తరానికి నేర్పేది ఇదేనా అంటూ దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్‌రావు ప్రశ్నించారు. రైల్వే ప్రారంభ సమయంలో మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, వారి అనుచరులు వ్యవహరించిన తీరు వేలాది మంది సాక్ష్యంగా నిలిచారని, ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు గాను వారిపై వెంటనే పోలీస్ కేసులు నమోదు చేయాలన్నారు. బుధవారంనాడు ఎమ్మెల్యే రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలో అడిషనల్ డిసిపికి చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి వేల కోట్ల రూ ఖర్చు చేసి సిద్దిపేట ప్రజల కోరికను నెరవేరిస్తే భారత ప్రధాని అన్న గౌరవం లేకుండా వారు వ్యవహరించిన తీరు జుగుప్సాకరమన్నారు. రైలు ప్రారంభ పండుగను గొప్పగా చేసుకోవడంలో తప్పు లేదని, పార్టీ కార్యక్రమంలా నిర్వహించడమే బాధించిందన్నారు. పబ్లిక్ ప్రాపర్టీని ధ్వంసం చేసి మంత్రి హరీష్‌రావు తన స్థాయిని తగ్గించుకున్నారని, 24 గంటలు గడుస్తున్నా ఎవరిపైనా కేసులు నమోదు చేయకపోవడం చూస్తుంటే పోలీసులు కూడా ఎవరికి కొమ్ము కాస్తున్నారో అర్థమవుతుందన్నారు. గత రెండు రోజుల క్రితం దుబ్బాకకు ఐఓసి బిల్డింగ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సమమయంలో తామెంత హుందాగా ప్రవర్తించామో, రైల్వే ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం వస్తే మీరెలా అడ్డుకున్నారో ప్రజలందరూ చూస్తున్నారన్నారు. దుబ్బాకలో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నందునే అభివృద్ధి జరగడం లేదని, అదే సోలిపేట సుజాత గెలిచి ఉంటే రూ.500 ఖర్చు చేసి అభివృద్ధి చేసే వాళ్లమంటూ స్వయంగా మంత్రి చెప్పడం దేనికి సంకేతమన్నారు. అదే తీరును ప్రధాని మోదీ అనుకుంటే సిద్దిపేటలో బీజేపి పార్టీకి ప్రాతినిధ్యం లేదు, గజ్వేల్‌లో లేదు, రాష్ట్రంలో అధికారం లేదనుకుంటే రైల్వే లైన్ వచ్చేదా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి బాలేష్ గౌడ్, బొమ్మ శ్రీరామ్, ఉడుత మల్లేశం, విభీషణ్‌రెడ్డి, సురేష్ గౌడ్, కోడూరి నరేష్, వెంకటేశం, సురేష్, బైరి శంకర్‌లు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

- జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ



సిద్దిపేట, అక్టోబర్ 04, మనం న్యూస్ ప్రతినిధిః పేద ప్రజల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ అన్నారు. అన్ని రంగాల్లో ఇతర ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచిన సిద్దిపేట జిల్లాలో అభివృద్ధి సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టిని సారించి ప్రజల సమస్యల్లో భాగస్వామ్యమవుతు న్నామన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక రెడ్డి సంక్షేమ సంఘంలో నిర్వహించగా పలు అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్మన్ రోజా శర్మ మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన స్వామినాథన్ హరిత విప్లవానికి నాంది పలికాడని, ఆహార కొరత లేకుండా ఏ మార్గాన్ని అనుసరించాలి, రైతు సంక్షేమం కోసం ఏం చేయాలన్న ఆయన సిఫారసులు ఆచరణీయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి అర్హులైన లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఆయిల్‌ఫామ్ తోటల పెంపకంతో రాబోయే మరో రెండేళ్లలో ఈ ప్రాంతాల వాసులు ఆర్థికంగా ఎనలేని అభివృద్ధి సాధిస్తారనే నమ్మకం తమకుందని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జెడ్పి సిఈఓ రమేష్, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలు పాల్గొన్నారు.

### తూతూ మంత్రంగా జెడ్పి సమావేశం

ప్రజా సమస్యలను తెలిపేందుకు అత్యంత ఉపయోగపడే జిల్లా పరిషత్ సమావేశం తూతూ మంత్రంగానే సాగిందని చెప్పవచ్చు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం తమ కనీస బాద్యత అన్న విషయం కూడా ప్రజాప్రతినిధులు విస్మరించడంతో సభ తూతూ మంత్రంగానే సాగిందని చెప్పవచ్చు తొమ్మిదంటే తొమ్మిది మంది జెడ్పిటిసిలు, మరో తొమ్మిది మంది ఎంపిపిలు, ఒక కోఆప్షన్ సభ్యుడు మినహా మరెవరూ రాకపోవడంతో ప్రజాప్రతినిధుల కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి. ఎంపిపి, జెడ్పిటిసిలే కాకుండా జిల్లా పరిధిలో ఎమ్మెల్యేలు, ఎంపిలుగా కొనసాగుతున్న వారు కూడా ఏ ఒక్కరు హాజరు కాకపోవడంతో హవ్వా... అంటూ పలువురు పెదవి విరిచారు. సమావేశాలకే రాకుంటే తమ సమస్యలు తెలిసేదెలా అంటూ వచ్చిన వారు వాపోయారు. ఎలాగూ సాధారణ ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్న ఉద్దేశ్యంతోనో లేకపోతే రాబోయే ఎన్నికల్లో బిజీగా ఉన్నారో తెలియదు కానీ, ఎంపిలు, ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం చూస్తుంటే ప్రజా సమస్యలంటే ఏ మాత్రం పట్టవా...? అని అనిపించింది.

## ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్‌కు సన్మానం

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేట నియోజకవర్గం నుండి ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా మిట్టపల్లి గ్రామానికి చెందిన సిద్దరబోయిన శ్రీనివాస్ ఎన్నిక కావడం సంతోషంగా ఉందని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అయిన తర్వాత మొట్టమొదటి సారిగా సమావేశానికి వచ్చిన శ్రీనివాస్‌ను సుడా ఛైర్మన్ ఆధ్వర్యంలో అర్బన్, రూరల్ ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా సిద్దరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన మంత్రి హరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకులాలు దేశానికే తలమానికం

- 25 శాతం డైట్ చార్జీలు పెంచినం
- ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షలు
- కోటి మంది ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు
- బతుకమ్మ చీరలతో నేతన్నల జీవితాల్లో వెలుగులు
- గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్





హుస్నాబాద్, అక్టోబర్ 4, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాలు దేశానికే తలమానమని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుస్నాబాద్‌లో రాష్ట్ర గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల, బాలికల కళాశాలను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. రూ.5 కోటతో నిర్మించనున్న బాలుర గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా గురుకుల విద్యార్థులతో



గౌరవ వందనం ఆమె స్వీకరించారు. ఆనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వాల 65 ఏండ్ల పాలనలో కేవలం 91 గిరిజన గురుకులాలు ఏర్పాటు చేస్తే, ప్రత్యేక రాష్ట్రంలో 9 ఏండ్లలో అదనంగా మరో 98 గురుకులాలు ఏర్పాటు చేసి ఏడు లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఒకే రోజులో 22 డిగ్రీ కళాశాలకు మంజూరు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. 25 శాతం డైట్ చార్జీలు పెంచినమన్నారు. విదేశీ విద్యార్థుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని ఆమె స్పష్టం చేసారు. గురుకులాల్లో చదివే విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఐఐటీచ ఎన్ఐటీ విద్యాసంస్థల్లో సీట్లు పొందుతున్నారని ఆమె పేర్కొన్నారు. అంతకు ముందు సిద్దార్థ స్కూల్‌లో మహిళలకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌తో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ బతుకమ్మ చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు రూ.500 కోట్లతో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని ఆమె తెలిపారు. బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నిండాయి అన్నారు. చేతినిండా పని లభించిందన్నారు. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా ఇంట్లో తండ్రిగా అన్నగా సీఎం కేసీఆర్ ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగకు, క్రిస్మస్ వేడుకలకు, రంజాన్ పండుగకు, పేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడా కూడా అమలు చేయడం లేదన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, కౌన్సిలర్‌లు భాగ్యరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.



# కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు

- 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్‌ది
- కాంగ్రెస్ పాలనలో త్రాగునీరు, కరెంటు కష్టాలు
- గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ
- రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం : ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్





హుస్నాబాద్, అక్టోబర్ 4, (మనం న్యూస్): దశాబ్దల కాలం పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలో రావడానికి మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కనపేట మండలంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా చౌడుతండ, మంజునాయక్ తండాల్లో రూ.1 కోటి 81 లక్షలతో నిర్మించనున్న నిర్మాణ పనులకు శంకుస్థాపన, నరిరాంతండా వయాదేక్యానాయక్ తండ రూ.1.58 కోట్లతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, దేవా నాయక్ తండా, బోరింగ్ తండాల్లో రూ.58 లక్షలతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌తో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ శంకుస్థాపనలు చేసారు. ఆనంతరం బంజారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఆమె అన్నారు. తెలంగాణలో 3146 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఆమె కొనియాడారు. రూ.4 వేల కోట్లతో గిరిజన ఆవాసాలకు రోడ్లు వేయించడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం..బీఆర్ఎస్ చేతల ప్రభుత్వమన్నారు. మా తండాలో మా రాజ్యం అనే నినాదాన్ని సీఎం కేసీఆర్ సాకారం చేసారని ఆమె గుర్తు చేసారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుభీమా పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. కళ్యాణలక్ష్మి, మిషన్ భగీరథ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. బీజేపీ నాయకులు గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని ఆమె మండిపడ్డారు. తెలంగాణలో నాలుగు వేల పెన్షన్ ఇస్తామని చెబుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలో రూ.700 మాత్రమే ఇస్తున్నారని ఆమె గుర్తు చేసారు. ఇన్నేళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏం చేసిందో చెప్పాలని ఆమె సవాలు విసిరారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మే పరస్థితిలో లేరన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని దశాబ్దల పాలు పరిపాలించిన కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు త్రాగునీరు కష్టాలు, కరెంటు కష్టాలుండేవన్నారు. కరెంట్, విత్తనాలు, సాగు, తాగు నీటి కొరతలతో రాష్ట్ర ప్రజలు సతమతమయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ సీఎం అయ్యాక కష్టాలు అన్నీ తీరాయని ఆమె తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఉంటే సమస్యలను పరిష్కరించవచ్చని సీఎం కేసీఆర్ నిరూపించారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి వారి అభ్యున్నతికి పథకాలు అమలు చేస్తున్నది ఒక్క తెలంగాణనే అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ పాలనను, హుస్నాబాద్‌లో ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌ను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పీ ఛైర్మన్ సుధీర్ కుమార్, జడ్పీవైస్ ఛైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, జడ్పీటీసీ భూక్య మంగ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, ఎంపీటీసీ సాంబరాజు, ఎంపీపీలు కొక్కుల కీర్తి, అనిత, జడ్పీటీసీ వంగ రవీందర్, బంజారా నాయకులు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం

### ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసామన్నారు. మూడవసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాని మరోసారి నన్ను మీరు ఆశీర్వాదించాలని ఆయన కోరారు. అడగగానే గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా తండాలకు నిధులు మంజూరీ చేసిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గిరిజన అభివృద్ధికి రూ.81.40 కోట్లు నిధులు మంజూరీ అయ్యాయని ఆయన స్పష్టం చేసారు.

# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

- కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ
- హాజరైన సుడా ఛైర్మన్ రవిందర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 04, మనం న్యూస్ః క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట మండల పరిషత్ కార్యాలయంలో సిద్దిపేట అర్బన్, రూరల్ గ్రామాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నా. క్రీడా ప్రాంగణాల్లో ఆటలు ఆడుకోవడానికి కావాల్సిన క్రీడా వస్తువులను మంత్రి హరీష్‌రావు చొరవతో పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ స్పోర్ట్స్ కిట్‌లలో 27 రకాల ఆట వస్తువులు, వ్యాయామానికి సంబంధించిన వస్తువులు కూడా ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో మరింత రాణించి గ్రామాలకు మండలానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సిద్దరబోయిన శ్రీనివాస్, డివైఎస్‌ఓ నాగేందర్, రూరల్ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, అర్బన్ వైస్ ఎంపిపి అల్లం ఎల్లం, ఎంపిడిఓశ్రీనివాస్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కమలాకర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల కోసం పెద్దాసుపత్రి


- అన్ని సేవలు ఒకే చోటే
- నేడు ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు



సిద్దిపేట, అక్టోబర్ 04, మనం న్యూస్ ప్రతినిధి: వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన సంబంధిత శాఖ మంత్రి హరీష్‌రావు నియోజకవర్గంలో అత్యాధునిక, అత్యుత్తమ సేవలు కలిగిన పెద్దాసుపత్రి ఇక ప్రజలకు సేవలందించనుంది. ఇన్నాళ్లు కాసింత క్లిష్టమైన పరిస్థితి ఉంటే చాలు హైదరాబాద్ వెళ్లండి, కరీంనగర్ వెళ్లండి అనే మాటలకిక చెల్లుచీటి. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఒక్కో అడుగు ముందుకేస్తూ ఏకంగా వేయి పడకల ప్రభుత్వాసుపత్రిని నిర్మించి సకల సౌకర్యాలు కల్పించి నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు మంత్రి హరీష్‌రావు. ఎన్సాన్‌పల్లి శివారులోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో అత్యాధునిక సౌకర్యాలు, కార్పోరేట్ స్థాయి హంగులతో హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ఎంతమాత్రం తీసిపోకుండా ప్రతి రోగానికి చికిత్స చేసే విధంగా ఆసుపత్రి నిర్మాణం జరిగింది. ప్రథమ చికిత్స నుండి ప్రాణాంతకమైన కిడ్నీ, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు ఈ ఆసుపత్రిలో సేవలందననున్నాయి. కార్పోరేట్ స్థాయి హంగులతో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నిర్మించిన ఆసుపత్రి రాబోయే రోజుల్లో అద్భుతమైన సేవలతో ఎన్నో ప్రాణాలను రక్షించే సంజీవనిగా మారబోతుంది. ఎంతో మంది యుక్త వయసులోనే గుండెపోట్లకు గురవుతున్న దృష్ట్యా గుండె సంబంధిత పూర్తి స్థాయి వైద్య సేవలను ఇక్కడే అందిచేందుకు మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా 175 మంది వైద్యులు అందుబాటులోకి వచ్చే అవకాశం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉండడంతో పీడియాట్రీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, ఈఎన్‌టిలతోపాటు అన్ని రకాల సేవలతో పాటు 134 రకాల రక్త పరీక్షలను ఏకకాలంలో డయాగ్నోస్టిక్ హబ్‌గా ఆసుపత్రి మారబోతుంది.

## మత్స్యకారులకు కేసీఆర్ పెద్దపీట

- ఎంపీపీ కీర్తి



కోహెడ,అక్టోబర్ 4,(మనం న్యూస్): మత్స్యకారులకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని కోహెడ ఎంపిపి కొక్కుల కీర్తి-సురేశ్ అన్నారు. మండలంలోని నాగ సముద్రాల గ్రామంలోని చెరువులో 51 వేల చేప పిల్లలను బుధవారం ఆమె వదిలారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ కూడా మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం లేదన్నారు. మత్స్యకారులకు 100 శాతం ఉచితంగా అందజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కుల వృత్తులకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఆమె తెలిపారు. మండల వ్యాప్తంగా 14,50,392 చేప పిల్లలను చెరువుల్లోకి విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి మల్లేశం, నాగసముద్రాల గ్రామసర్పంచ్ తైదల రవీందర్, ఎంపీటీసీ కొడముంజ మల్లవ్వ, గ్రామ ప్రజలు, ముదిరాజ్ సంఘ నాయకులు, తదితరులున్నారు.

# మహనీయుల చరిత్రను గుర్తించని మోడీకి దేశాన్ని పాలించే హక్కు లేదు

- సర్పంచ్ స్థాయికి దిగజారిన మోడీ
- ఖబర్దార్ మోడీ
- వొళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి మోడీ
- తెలంగాణ ప్రజలే కేటీఆర్ ను ముఖ్య మంత్రిని చేసుకుంటారు
- ఎర్ర కోటలో బీఆర్ఎస్ జండా ఎగరేస్తాం
- అన్ని మతాల పండుగలను గౌరవిస్తున్న కేసీఆర్
- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి








జనగామ, అక్టోబర్ 04, (మనం ప్రతినిధి) : దేశం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను గుర్తించని మోడీకి దేశాన్ని పరిపాలించే హక్కు లేదని త్వరలోనే ఎర్రకోటలో బిఆర్ఎస్ జెండాను ఎగరవేయడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఓం సాయి గార్డెన్లో ఏర్పాటుచేసిన బతుకమ్మ చీరలు, ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గతంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తమ వద్దకు వచ్చి కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ చెప్పాడని అది నేను తిరస్కరించానని చెప్పడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. తెలంగాణకు ముఖ్యమంత్రి కేటీఆర్ కావాలంటే తెలంగాణ ప్రజలు ఓటు వేయాలి కానీ ప్రధానిని అడగవలసిన అవసరం లేదని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశ ప్రధానిగా ఉండి సర్పంచి స్థాయిలో మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. ఇంకోసారి తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని దమ్ముంటే దేశ సంపదను పెంచుకోవాలని 29 రాష్ట్రాలలో తెలంగాణ భేష్ అని మీరేకదా చెప్పింది ప్రపంచ దేశాలే తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బేషంటున్నాయని మా వాటా మాకివ్వు అదేదో అభివద్ధి చేసుకుంటామని నీవు అసమర్థత ప్రధానివని ఘాటుగా విమర్శించారు. మహనీయులు చరిత్రను గుర్తించని నీకు పాలించే హక్కు లేదని ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని పది సంవత్సరాలుగా పాలించిన నీవు దేశం కోసం పోరాడిన మహనీయుల చరిత్ర నీకు తెలియదని ఖబర్దార్ మోడీ అంటూ ఘాటుగా విమర్శించారు. అన్ని మతాలను గౌరవిస్తున్న కేసీఆర్ తెలంగాణ ప్రాంతంలో ఉన్న అన్ని మతాలను గౌరవిస్తూ ప్రతి పండుగకు ప్రాధాన్యతనిస్తూ అన్ని మతాల వారికి లబ్ధి చేకూరే విధంగా పథకాలను ప్రవేశ పెడుతూ మతాలను గౌరవిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్‌లో బుధవారం బతుకమ్మ పండుగ చీరల పంపిణీ తోపాటు యువకులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వంజరపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా

- రూ.4 కోట్ల 30 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం



సంగెం, అక్టోబర్ 04, (మనం న్యూస్) : వరంగల్ జిల్లా సంగెం మండలం వంజరపల్లిలో బుధవారం ఉదయం పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మరెడ్డి పర్యటించారు. గ్రామంలో వాడవాడలా తిరుగుతూ ప్రజా సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రూ 4 కోట్ల 5 లక్షలతో వంజరపల్లి గ్రామం నుంచి ఊకల్ వరకు నూతన బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, రూ 25.50 లక్షలతో గ్రామంలో నూతనంగా వేసిన అంతర్గత సిసి రోడ్లు, క్రీడా ప్రాంగణంలో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన సాట్ చైర్మన్



హన్మకొండ, అక్టోబర్ 04, (మనం స్పోర్ట్స్) : రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన క్రీడాకారులను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ అభినందించారు. బుదవారం హన్మకొండలో జరిగిన సమావేశంలో ఇటీవల జరిగిన రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ యువజన క్రీడాభివద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు చీరల పంపిణీ

- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 04, (మనం న్యూస్) : స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని రైతు భవనంలో ఏర్పాటుచేసిన షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల తో పాటు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ రేఖ గట్టయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రభుత్వం ఏర్పడ్డాక బతుకమ్మ పండుగకు ప్రాదాన్యతనిస్తూ ప్రతి గ్రామానికి నిధులు అందించి సంతోషంగా ఆదుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని వారన్నారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా వారి కుటుంబంలో పెళ్లి అయిన ఆడపడుచులకు అందించి తనవంతుగా సహాయాన్ని అందిస్తున్నారని ఏ రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమాలు లేవని వారన్నారు. రానున్న రోజులలో ప్రజాప్రతినిధులు తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ముందడుగు వేయాలని ఇంకా సమయం ఉందని ఒకవేళ ప్రభుత్వం ఎన్నికలకు వెళితే ఎన్నికల కోడ్ వస్తుందని కేవలం గ్రామాల అభివృద్ధికి పని చేయాల్సిన అవసరం ప్రజా ప్రతినిదులకు మీపై బాధ్యత ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, జడ్పిటిసి మారపాక రవి, ఎంపీటీసీ గన్న నరసింహులు, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఐదు మండలాల్లో చెందిన అధికారులు పార్టీ ప్రజాప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలి

- దేవాదులు రిజర్వాయర్‌లో ఉచిత చేపపిల్లల విడుదల
- భవిష్యత్తులో మరో కోనసీమగా స్టేషన్ ఘనపూర్
- ఎమ్మెల్యే డా రాజయ్య



ధర్మసాగర్, అక్టోబర్ 04, (మనం న్యూస్) : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినిగా చేసుకుని ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలని స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందిస్తున్న 12.52 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రిజర్వాయర్ లోకి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లలో ముదిరాజులు సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నారని భావించి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజులను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవడానికి, లిముదిరాజుల ఆర్థిక పరిపుష్టి పెంపొందించుటకులి 8 సంవత్సరాలుగా ముదిరాజుల కోసం ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లలు పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు. సమాజంలో రెండు పెద్ద కులాలు ఉంటే ఎస్సిలలో మాదిగ అయితే, బిసిలలో 104 కులాల్లో ముదిరాజులది పెద్ద కులమని భావించి ముదిరాజులకు అనుబందంగా ఉన్న తెనగల, గంగపుత్ర, ముత్తిరాశి అనే నాలుగు రకాల పేర్లు ఉన్నపటికీ ఈ నలుగురి కులవత్తి చేపలు పట్టడమే ఆయన అన్నారు. కులవత్తితో పాటు చిన్న చిన్న వ్యాపారాలకు అలవాటు పడి విద్యాపరంగా, సామాజికపరంగా, ఆర్థికంగా వెనకబడ్డారనే ఉద్యేశంతో ముఖ్యంగా ముదిరాజ్‌లను ఆదుకోవాలనే ఆలోచనతో, భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిదంగా ఉచిత చేపపిల్లల్లు, రొయ్య పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారని అన్నారు. ముదిరాజులు మధ్య దళారుల చేతిలో మోసపోకుండా (గతంలోలాగా) ప్రతి సంవత్సరం దాదాపు కోటి చేపపిల్లు, రొయ్య పిల్లల్ని ఇచ్చి అనేకరకలుగా వాటి పోషణ కోసం ఇవ్వడం జరుగుతుందన్నారు. సబ్సిడీతో వలలు, పట్టిన చేపలను అమ్ముకోవడానికి సబ్సిడీలో వాహనాలు, చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మరణిస్తే 5 లక్షల రూపాయల బీమా సౌకర్యం, మార్కెట్ సదుపాయం, ప్రభుత్వం కల్పించిందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 46 వేల చెరువుల పునరుద్ధరణ, చెరువు కట్టలు మరమ్మతులు చేపట్టి అన్ని కులాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసే మహామనిషి ముఖ్యమంత్రి కేసీఆర్అని అయన అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ధర్మసాగర్, గండీరామారం, స్టేషన్ ఘన్‌పుర్, ఉప్పుగల్లు, చీటకోడూరు, అశ్వరావుపల్లి, నవాబుపేట ఎనిమిది రిజర్వాయర్లతో భవిష్యత్తులో నియోజకవర్గం మరో కోనసీమగా మారుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునగాల రాజు, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, ఎంపీటీసీలు రాజు యాదవ్, బొడ్డు శోభ, మత్స్య సంఘం అధ్యక్షులు సుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, యాద కుమార్, నాయకులు ఎండి లాల్ మహమ్మద్, మాచర్ల రవీందర్, బొడ్డు ప్రతాప్, జోగు మొగిలి, మంద ఆరోగ్యం, పొడిశెట్టి వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు సోమయ్య, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మత్స్య సహకార సంఘాల నాయకులు, సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలనుకుంటే మోడీ అయ్య కూడా ఆపలేడు

- ప్రజాస్వామ్య వాదులందరూ మోడీ వ్యాఖ్యలను ఖండించాలి
- తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష
- మోదీ తెలంగాణ ప్రజలను కించపరిచేలా మాట్లాడుతున్నాడు
- కేసీఆర్ ను విమర్శించే హక్కు మోదీకి లేదు
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



జనగామ, అక్టోబర్ 04, (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలనుకుంటే మోడీ అయ్య కూడా ఆపలేడని ప్రజాస్వామ్యవాదులందరు మోదీ వాఖ్యలను ఖండించాలని, తెలంగాణకు శ్రీరామ రక్ష అయినటువంటి సీఎం కేసీఆర్ను విమర్శించే హక్కు మోదీకి లేదని ప్రపంచ దేశంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ ప్రధానిగా వ్యవహరిస్తున్న మోదీ నీచ స్థాయికి దిగి కేసీఆర్ను విమర్శించడం సభ్యసమాజం సిగ్గుపడి తలదించ కునే పరిస్తితికి తెచ్చాడని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఘాటుగా విమర్శించారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్ గ్రామ శివారులోని టీఆర్ఎస్ భవన్లో జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యకుడు పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన విలేకర్ల సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. నిజామాబాద్‌లో నిర్వహించిన బీజేపి ప్రజా గర్జన సభలో మోదీ కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఘాటుగా విమర్శించారు. కేటీఆర్ను ముఖ్యమంత్రిని చేయాలనుకేంటే ప్రధాని మోదీ పరిమీషన్ అవసరం లేదని తెలంగాణ ప్రజల ఆశీర్వాదం ఉంటే మోదీ అయ్య అడ్డం వచ్చినా కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేసుకుంటామని అన్నారు. తెలంగాణ ప్రాం త అభివద్ధిలో భాగంగా ఉత్సవాలు నిర్వహించుకుంటుంటే బీజేపీ సన్నాసులు మోదీకి తెలయపరచడం లేదా అని ప్రశ్నించారు. ఏపీ విభజన చట్టంలో పొందపరిచిన హామీలను 9 సంవత్సరాలుగా ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న కాజీపేట్ రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉప్పు ఫ్యాక్టరీని, తెలంగాణ ప్రాంతానికి 9 సంవత్సరాలుగా గిరిజన యునివర్సిటీని ఎందుకు ప్రకటించలేదో తెలపాలని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాని ఒక జోకర్ అన్నారు. పోలవరంకు జాతీయ హెూ కల్పించినప్పుడు పాలమూరుకు జాతీయ హెూ ఎందుకు కల్పించలేదో తెల్పాలని, ఇందులోనే తెలంగాణపై చవతి తల్లి ప్రేమలు చూపుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీని తరిమి కొట్టాలని అన్నారు. దళిత, ముస్లిం మైనారిటీల వ్యతిరేఖి అయిన మోదీని దేశంనుండి తరిమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి పెద్ద దిక్కు ముఖ్యమంత్రి కేసీఆర్

- ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



చిల్పూర్, అక్టోబర్ 04, (మనం న్యూస్) : పేదింటికి పెద్ద దిక్కులాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నాడని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజు అన్నారు. మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అంద చేసే కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ వారి భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తూ ఆయా కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెడుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని ఆయన అన్నారు. చిల్పూర్ మండలంలోని 72 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 77 లక్షల 83 52 విలువైన చెక్కులను ఆయా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు. అంతేకాక నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ సొంత మేనమామ లాగా వ్యవహరిస్తూ ఆడబిడ్డ పెళ్లికి ఒక లక్ష 116 రూపాయలను కట్నంగా అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలోని మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి బంగారు భవిష్యత్తుకు ప్రణాళిక రూపొందించిన ఘనత సీఎం కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. 2014 నుండి నేటి వరకు రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలను వెచ్చించి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా పరిశుద్ధమైన మంచినీళ్లు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అంతేకాక మిషన్ కాకతీయ ద్వారా రైతన్నలకు మూడు పంటలకు సాగును అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వాన్ని అని ఆయన అన్నారు. ఇలాంటి ఘనత కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఆధ్వర్యంలో గెట్ టు గెదర్



హసన్‌పర్తి, అక్టోబర్ 04, (మనం న్యూస్) : ఆర్‌డి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం రామారంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గెట్ టుగెదర్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ కే. రామమూర్తి హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు సరస్వతి చిత్రపటానికి కళాశాల యజమాన్యం జ్యోతి ప్రజ్వల చేసి పూలదండలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. మేధావులను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బి. మల్లేశం, డైరెక్టర్ కె. రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలసముద్రంలో అపోలో నూతన క్లినిక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



హనుమకొండ, అక్టోబర్ 04, (మనం న్యూస్) : బాలసముద్రంలో అపోలో క్లినిక్స్ కొత్త కేంద్రాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ప్రఖ్యాత అపోలో హాస్పిటల్స్, అపోలో హెల్త్, లైఫ్ స్టైల్ లిమిటెడ్ గ్రూప్‌లో భాగమైన అపోలో క్లినిక్స్ సరికొత్త బ్రాంచ్ ని బుధవారం హనుమకొండ బాలసముద్రంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అపోలో నేషనల్ హెడ్ తరుణ్ గులాటి లు మల్టీ-స్పెషాలిటీ క్లినిక్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో నేషనల్ హెడ్ తరుణ్ గూలటి మాట్లాడుతూ మెడికేర్‌లో భారతదేశం యొక్క అత్యంత విశ్వసనీయ పేర్లలో అపోలో ఒకటని ఈ క్లినికల్ సదుపాయం అద్భుతమైన నిపుణులు, అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణతో ఒకే కేంద్రంలో అన్ని సేవలను అందిస్తుందిని సమర్ధవంతమైన స్క్రీనింగ్, ఖచ్చితమైన రోగనిర్ధారణ, సమర్థవంతమైన చికిత్స, ఫాస్ట్-ట్రాక్ సొల్యూషన్స్ మొత్తం కుటుంబానికి, అపోలో క్లినిక్‌లు అందరికీ 360 డిగ్రీల సంరక్షణను అందజేస్తామని హామీ ఇస్తున్నాం అన్నారు. బాలసముద్రంలో అపోలో షుగర్ క్లినిక్‌లను, డెంటల్ క్లినిక్‌ని, మల్టీ స్పెషాలిటీ ఓపీడీ కలిగి ఉన్నామన్నారు. అపోలో క్లినిక్ లో ప్రముఖ స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్‌తో సంప్రదింపులు, డయాగ్నోస్టిక్స్, ప్రివెంటివ్ మాస్టర్ హెల్త్ చెక్‌లు షుగర్ కేర్, దంత వైద్యం, ఫిజియోథెరపీ, అలెర్జీ పరీక్ష, ఆర్థరైటిస్ చెకప్, డెర్మటాలజీ, గైనకాలజి, పీడియాట్రిక్స్, ఈఎన్టి, న్యూరాలజీ, నెఫ్రాలజీ, టీకాలు, హెల్త్, మే ఫార్మసీ, ఫిజియోథెరపీ, సైకియాట్రీ సేవలు అందుబాటులో ఉంటాయని, అపాయింట్‌మెంట్ బుకింగ్, మే శాంపిల్ కలెక్షన్ కోసం 0807 4545 143, 0870 3545 143కు కాల్ చేయగలరని తెలిపారు.

## క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని సందర్శించిన వకుళాభరణం కష్ణమోహన్ రావు



కరుణాపురం, అక్టోబర్ 04, (మనం న్యూస్) : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో నూతనంగా నిర్మించిన క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కష్ణమోహన్ రావు సందర్శించారు. సోసైటీ ఆఫ్ క్రైస్ట్, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ రెండ్ డాక్టర్ సంగాల పాల్సన్‌రాజ్ ఇటీవల ఆసియాలోనే అతిపెద్ద చర్చి నిర్మాణం చేశారు. ఈ మద్యకాలంలో సందర్శకులు తాకిడి పెరిగిపోయింది. చర్చి విశిష్టతను తెలుసు కున్న వకుళాభరణం కష్ణమోహన్ రావు ప్రత్యక్షంగా వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. సోసైటీ జనరల్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ జయప్రకాశ్ గోపు చర్చి యొక్క వివరాలు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాల్సన్‌రాజ్ కషిని కష్ణ మోహన్ రావు అభినందించారు.

## కడియంను కలిసిన యువజన విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు



లింగాల ఘనపురం, అక్టోబర్ 04, (మనం న్యూస్) : ఎమ్మెల్సీ. స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని జనగామ యువజన విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు సరబోజు బుచ్చిరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో ఆముడాల రమేష్, ఆరోగ్యం, కుంట రాజు యాదవ్ పాల్గొన్నారు.

## నర్మెట్టలో మహా అన్నదానం



నర్మెట్ట, అక్టోబర్ 04, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలో పేద ప్రజల కోసం ఇంటర్నే షనల్ లైన్స్ క్లబ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కమల్ నరేందర్ పాల్గొన్నారు.

## రైతు బజార్ ముందు ఆటోలపై వ్యాపారం నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలి

- సరూర్ నగర్ రైతు బజార్ రైతులు



ఎల్బీనగర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): సరూర్ నగర్ రైతు బజార్ ముందు రిలయన్స్ పెట్రోల్ బంక్ నుండి పారమిత చిల్డ్రన్స్ హాస్పిటల్ వరకు నేషనల్ హైవేపై ఆటోలో కూరగాయలు తీసుకువచ్చి అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సరూర్నగర్ రైతు బజార్లో కూరగాయలు విక్రయించే రైతులు ఎస్టేట్ అధికారిని స్రవంతి రెడ్డికి బుధవారము వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సరూర్నగర్ రైతు బజార్ ప్రారంభమైనప్పటి నుండి ఇబ్రహీంపట్నం, యాచారం, ఆరుట్ల, జాపాల, చౌదర్పల్లి తదితర గ్రామాల 40-50 కిలోమీటర్ల దూరం నుండి కూరగాయలు తీసుకువచ్చి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. రైతు బజార్ పరిధిలో రెండు మూడు కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి కూరగాయల అమ్మకూడదని ఉందని అన్నారు. రోడ్డుపై ఆటోలో కూరగాయల విక్రయించడం వల్ల రైతు బజార్లో అమ్మకాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తెచ్చిన కూరగాయలు అమ్ముడు పోక సాయంత్రం సమయంలో పారబోసి ఇంటికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. సాయంత్రం సమయంలో రోడ్డుపై ఆటోల విక్రయించడం వల్ల పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుమలమ్మ, లక్ష్మమ్మ, సుగుణ, కొమరమ్మ, బోగరమ్మ, ధనరాజ్ అంజయ్య, శ్రీశైలం, స్వామి గౌడ్, ప్రసాద్, లక్ష్మి నారాయణ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిపై అడుగులు వేయాలి

- కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి




ఎల్బీనగర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): స్వయం ఉపాధి పై అడుగులు వేసినప్పుడే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే డివిజన్ లో టెలిఫోన్ కాలనీ క్రాస్ రోడ్డులో అర్బన్ స్నిపర్ ఎయిర్ గన్ గేమ్ జోన్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ సొంత కాళ్ళ పై నిలబడి కొద్ది మందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు . చిన్నారులు, యువత ఎయిర్ గన్ గేమును ఎంతో ఆస్వాదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యజమాని పరమేశ్వరీ, వంగాల శ్రీకాంత్ రెడ్డి, రఘు, నగేష్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



కోస్గి, అక్టోబర్ 04, (మనం న్యూస్) :కోస్గి పట్టణంలో నూతనంగా నిర్మించిన 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం వైద్య ఆరోగ్య శాఖ హరీష్‌రావు, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిని, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధునాతన హాస్పిటల్‌ను నిర్మించినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీళ్లతో ఏడాదిలో కొడంగల్ నియోజకవర్గంలో రైతుల కాళ్లు కడిగి వారి రుణం తీర్చుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇప్పటికే నీరు నార్లాపూర్ రిజర్వాయర్ వరకు నీరు తీసుకొచ్చామని అక్కడి నుండి కొడంగల్‌కు సంవత్సరంలోపు సాగు నీటిని తీసుకొస్తా మన్నారు. రైతులు 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కావాలో. మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలో తేల్చు కోమన్నారు. అలాగే రాష్ట్రంలో బీజేపీ లేచేది లేదు. కాంగ్రెస్ గెలిచేది లేదని మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ నేతలు అరచే తిలో వైకుంఠం చూపిస్తారు. కర్ణాటకలో పింఛన్ రూ. 600 మాత్రమే. మాటలు చెప్పే సర్కార్ కావాలా? చేతల సర్కారా?కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనే పాట ఉండేది. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులకు గర్భిణీలు పోటెత్తున్నారు. వారికి రూ. 12 వేలు, కెసిఆర్ కిట్ ఇస్తున్నాం. అని వెల్లడించారు.



# నెరవేరిన జీవన్గి గ్రామ ప్రజల కోరిక

- జీవన్గి గ్రామం నుండి మంతటి గ్రామం వరకు 6.20 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన
- 8.74 కోట్లతో నిర్మించిన చెక్ డ్యామ్‌ను ప్రారంభించిన మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

బషీరాబాద్, అక్టోబర్ 04, (మనం న్యూస్) బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామంలో రూ.6.20కోట్లతో మంతట్టి గ్రామం వరకు చేపట్టనున్న రోడ్డుకు శంకుస్థాపన మరియు రూ 8.74 కోట్లతో నిర్మించిన చెక్ డ్యామ్‌ను బుధవారం రోజు మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ జీవన్గి గ్రామాన్ని మంత్రివర్యులు మహేందర్ రెడ్డి వారి హయంలో బ్రిడ్జి, చెక్ డాం, సీసీ రోడ్స్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అదేవిధంగా తాండూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు, ప్రతి పల్లె రూపురేఖలు మారుతున్నాయని పట్టణాలతోపాటు ఎంతో అభివృద్ధి జరుగుతుందంటే ఆ ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని అన్నారు. మారుమూల ప్రాంతమైనటువంటి బషీరాబాద్ మండలానికి జూనియర్ కాలేజ్ మంజూరు చేయడం జరిగింది అదేవిధంగా 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి కూడా మంజూరు చేయడం జరిగిందని, మరియు ఈ అప్రోచ్ రోడ్డు భూ నిర్వాసితులకు కూడా వెంటనే వారికి అమౌంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు తెలంగాణ ప్రభుత్వము ఎక్కడలేని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అదేవిధంగా కాంగ్రెస్ వారు ఆరు గ్యారెంటీ స్కీమ్‌లో అంటున్నారు కానీ పక్క రాష్ట్రంలో కర్ణాటకలో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేకపోతుందని ఈ రాష్ట్రంలో ఏం చేయగలుగుతారని అన్నారు. మహేందర్ అన్న నేను కలయికతో తాండూర్ నియోజకవర్గం బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామని మీ సహకారాలు ఉండాలని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామానికి సీసీ రోడ్స్ సైడ్ డ్రైన్స్ కాగ్న నదిపై బ్రిడ్జి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని వారన్నారు, మరియు జీవన్గి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్వహిస్తులకు వెంటనే డబ్బులు కూడా విడుదల చేస్తామని,





ఈ రెండు మూడు రోజుల్లో కూడా బ్రిడ్జి ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, ఎంపీపీ కరుణ ప్రసాద్, సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసీ పూర్మా సునీత నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణం పురుషోత్తం, మాణిక్ రెడ్డి, మునీందర్ రెడ్డి వీరారెడ్డి, శంకర్ రెడ్డి, నర్సిరెడ్డి, దస్తయ గౌడ్, రంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాములు, నరేందర్ రెడ్డి, భీమప్ప, అంజలి అప్ప, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పాండురంగా రెడ్డి బసప్ప, వివిధ గ్రామ ఎంపీటీసీలు, సర్పంచులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

- పౌర సంబంధాల, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు

తాండూరు, అక్టోబర్ 04, (మనం న్యూస్); వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం తాండూర్ నియోజకవర్గంలో 108 కోట్ల 48 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రభుత్వంపై ఎంత భారం ఉన్నప్పటికీ రైతుల సంక్షేమ కోసం రైతు బీమా, రైతు బంధు , రుణమాఫీ కార్యక్రమాలను చేపడుతూ రైతు పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. దళిత బంధు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని మంత్రి సూచించారు. జీవంగి బ్రిడ్జి నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేదలకు అండగా ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వ్యక్తిగతంగా కూడా నా సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి అన్నారు. ప్రజల సౌకర్యార్థం బషీరాబాద్ మండలం నవల్గా నుండి కొడంగల్ వరకు అదేవిధంగా



జీవంగి-మంతటి రోడ్డు సౌకర్యం ద్వారా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి రోడ్ల నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి పర్యటన భాగంగా బషీరాబాద్ మండలం జీవన్గి పంచాయతీ పరిధిలో కాగ్నా నదిపై 8 కోట్ల 74 లక్షలతో చేపట్టే చెక్ డ్యామును, 6 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన, తాండూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో రూపాయలు 9 కోట్ల 20 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని, కాగ్న నదిపై 16 కోట్ల 80 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించడం జరిగింది.యాలాల్ మండలం దేవనూర్-నాగసముందర్ గ్రామాల మధ్య 8 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న చెక్ డ్యాం శంకుస్థాపనఅలాగే 14 కోట్లతో నిర్మించనున్న అడల్వార్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా పెద్దముల్ మండలం కందనెల్లిలో 21 కోట్ల 38 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని, 5 కోట్ల 10 లక్షలతో నిర్మించిన మరో బ్రిడ్జితో పాటు అలాగే మన్నాన్ పల్లి గ్రామంలో 10 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు బ్రిడ్జిలను ప్రారంభించడంతో పాటు అదే గ్రామంలో 8 కోట్ల 86 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న చెక్ డ్యామ్ ను మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, జడ్పిటీసిలు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కరుణ, స్థానిక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## తాండూర్‌లో రూ.102 కోట్ల 28 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



తాండూరు, అక్టోబర్ 04, (మనం న్యూస్); తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూర్ నియోజకవర్గంలో 102 కోట్ల 28 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు గావించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ..దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రభుత్వంపై ఎంత భారం ఉన్నప్పటికీ రైతుల సంక్షేమ కోసం రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ కార్యక్రమాలను చేపడుతూ రైతు పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. దళిత బందు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని మంత్రి సూచించారు. జీవంగి బ్రిడ్జి నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేదలకు అండగా ఉంటూఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వ్యక్తిగతంగా కూడా నా సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి అన్నారు. ప్రజల సౌకర్యార్థం బషీరాబాద్ మండలం నవల్గా నుండి కొడంగల్ వరకు అదేవిధంగా జీవంగి- మంతటి రోడ్డు సౌకర్యం ద్వారా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి రోడ్ల నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి పర్యటన భాగంగా బషీరాబాద్ మండలం జీవన్గి పంచాయతీ పరిధిలో కాగ్నా నదిపై 8 కోట్ల 74 లక్షలతో చేపట్టే చెక్ డ్యాము శంకుస్థాపన, తాండూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో రూపాయలు 9 కోట్ల 20 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని, కాగ్న నదిపై 16 కోట్ల 80 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించడం జరిగింది.యాలాల్ మండలం దేవనూర్- నాగసముందర్ గ్రామాల మధ్య 8 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న చెక్ డ్యాం శంకుస్థాపనఅలాగే 14 కోట్లతో నిర్మించనున్న అడల్వార్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా పెద్దముల్ మండలం కందనెల్లిలో 21 కోట్ల 38 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని, 5 కోట్ల 10 లక్షలతో నిర్మించిన మరో బ్రిడ్జితో పాటు అలాగే మన్నాన్ పల్లి గ్రామంలో 10 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు బ్రిడ్జిలను ప్రారంభించడంతో పాటు అదే గ్రామంలో 8 కోట్ల 86 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న చెక్ డ్యామ్ ను మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, జడ్పిటిసిలు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కరుణ, స్థానిక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వికారాబాద్‌కు రానున్న కేటీఆర్

- రు.190 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభాలు చేయనున్న మంత్రి
- పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, అక్టోబర్ 04, (మనం న్యూస్) :రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నేడు వికారాబాద్‌లో పర్యటించనున్నారు. రూ. 190 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు మంత్రి చేతుల మీదుగా జరగనున్నాయి. మంత్రి పర్యటన, వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దగ్గరుండి పర్యవేక్షించి పనులు పూర్తి చేశారు. రూ. 96 కోట్ల నిదులతో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయమన్నారు రూ. 30 కోట్లతో మున్సిపల్ పరిధిలో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కోటి రూపాయలతో ఆలంపల్లిలో గ్రేవీ యార్డు నిర్మాణం, ఒక కోటి రూపాయలతో నిర్మించిన గిరిజన భవనం ప్రారంభంతో పాటు వికారాబాద్ మునిసిపల్ పరిధిలో సెంట్రల్ లైటింగ్, డ్రైన్స్ వివిధ అభివృద్ధి పనులకోసం రూ. 190 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆయనతోపాటు



రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, నరేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కొప్పుల మహేష్ రెడ్డిలు హాజరవుతున్నారు. కేటీఆర్ సభ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల కల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగనున్నాయి. గతంలో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి వంపులతో కూడుకొని ప్రమాదాలు చోటుచేసుకుని చాలామంది ప్రజలు కాళ్లు చేతులు పోగొట్టుకున్నారు. ఎమ్మెల్యే ఆనంద్ కృషి ఫలితంతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరగనున్నందున వికారాబాద్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 100 శాతం మేరకు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- రాజకీయ పార్టీల అవగాహన సదస్సులో తాండూర్ ఎన్నికల అధికారి, ఆర్డీవో ఎం.శ్రీనివాసరావు



తాండూర్, అక్టోబర్ 04, (మనం న్యూస్) :తాండూర్ అసెంబ్లీ 56 పరిధిలో గల ప్రతి ఓటరు రానున్న ఎన్నికలలో పాల్గొనే ప్రతి పౌరుడు కూడ ఈ పవిత్రమైన ఓటు హక్కును న్యాయ బద్ధంగా,ప్రజా స్వామ్యపరంగా,స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించాలని తాండూర్ సబ్ డివిజన్ ఎన్నికల అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు సూచించారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణంలోని ఆర్.డి.వో. కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. భారత ప్రభుత్వం 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులకు కల్పించినటువంటి ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా మంచి వాతావరణం, నైతిక విలువలతో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా 100 శాతం మేరకు ఓటు వినియోగించు కోవడం మన ధర్మం కర్తవ్యం కూడా అనేది గుర్తించాల్సిన అవసరం ఉంది అన్నారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ఓటర్లకు అందరికీ అవగాహన కల్పించాలని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు . అదేవిదంగా ప్రస్తుతం కొత్త ఓటర్ జాబితా వెలువడిందని తెలిపారు.ఈ ఏడాదిలో కొత్తగా నమోదైన ఓటర్లతో పాటు తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య అధికారికంగా 2లక్షల 28 వేల 495 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు,అలాగే కొత్తగా ఓటర్ల జాబితాలో నమోదు కాబడిన ఓటర్ల సంఖ్య 6వేల 367 మంది నూతన ఓటర్లుగా చేర్చబడ్డారని పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో తహసిల్దార్ తారా సింగ్, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, గిర్ధావర్ రాజు రెడ్డి, ఆర్డిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ మాణిక్ రావు, జూనియర్ అసిస్టెంట్ వేణు, నియోజకవర్గంలోని అన్ని పార్టీల రాజకీయ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## దొర పాలనకు చరమగీతం పాడుదాం

- మోసపూరిత ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం



కోటపల్లి, అక్టోబర్ 04, (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం రాంపూర్ గ్రామంలో భాగంగా ఇంటింటికి ప్రచారం బుధవారం నిర్వహించిన యాత్రలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల వద్దకు చేర్చాలని ఉద్దేశంతో ఇంటింటికి హత్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత పథకాలతో తెలంగాణ ప్రజలను అన్యాయం చేస్తుందని మల్లోసారి తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన భూములతో పాటు మీ ఆస్తులను కూడా గుంజుకునే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సైనికుడిలా పనిచేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ మాజీ అధ్యక్షులు వహీద్, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 04, (మనం న్యూస్): అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఆయా ప్రాంతాలలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విధిగా పౌష్టికాహారం అందించాలని ఐదవ స్థాయి సంఘ సమావేశ (మహిళా, శిశు సంక్షేమం) చైర్ పర్సన్ చింతారెడ్డి చంద్రకళ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఈఓ సురేష్ కూమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులలో పోషక విలువల లోపం లేకుండా ఉండేందుకు కేంద్రాల ద్వారా పలు రకాల పౌష్టికాహారాన్ని అందిస్తుందని, వివాహం జరిగి గర్భం దాల్చిన నాటి నుండి గర్భం దాల్చిన వారికి ఆరోగ్య లక్ష్మీ పథకంతో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుందని, అందుకు తగిన విధంగా అంగన్‌వాడి టీచర్లు వారికి ఆహారపు అలవాట్లు, ఆరోగ్య స్థితిగతుల, పిల్లల్లో బరువు పెరుగుదల పై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండ్ల శాంతకూమారి, వివిధ మండలాల సిడిపిఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిపిఎఫ్ విభాగాన్ని ప్రారంభించిన జడ్పి చైర్ పర్సన్



జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపిక పూర్తిస్థాయి జిపిఎఫ్ విభిగాన్ని సిఈఓ సురేష్‌కూమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 2399 ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జిపిఎఫ్ ఖాతల రికార్డుల బదిలీ ప్రక్రియ ఇటీవల జరిగిన నేపథ్యంలో, పేమెంట్ కు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో కార్యాలయం నుండి జిపిఎఫ్‌లోన్, ఫైనల్ పేమెంట్ కొరకు పెట్టుకున్న ధరఖాస్తులను ఇకనుండి ఇక్కడి నుండి పంపవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా 19 మంది ఉద్యోగుల రూ. 60,97,400లను కార్యాలయం నుండి చెల్లించారు. ఇక నుండి నల్లగొండకు వెళ్లకుండా నేరుగా జడ్పీ కార్యాలయం నుండే జిపిఎఫ్ సేవలను పొందవచ్చునని పేర్కొన్నారు.




### నేడు 6, 3 సంఘ స్థాయి సమావేశాలు

జిల్లా పరిషత్ కార్యాలయంలో నేడు 06(సాంఘిక సంక్షేమం), 03 (వ్యవసాయం) సంఘస్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఎస్పిలో చేరికలు



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 04, (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ 13వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 4(దుబ్బతండ), 5(దురాజ్‌పల్లి)వ వార్డులలోని 100 మంది ప్రజలు బుధవారం గాంధీనగర్ లోని ఆమె నివాసంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రానున్న ఎన్నికల్లో బిఎస్పి నుండి డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సూర్యాపేట నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని, అరాచక శక్తుల పాలన నుండి విముక్తి పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుడిగ మల్లేష్, మహ్మద్ చాంద్ పాషా, రమణ, లింగయ్య, మధు, శ్రీను, నాగు నాయక్, మహేష్, శంకర్, సతీష్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ సాగుకు ప్రభుత్వం రాయితీలు

సూర్యాపేట, అక్టోబర్ 04, (మనం ప్రతినిధి) ఆయిల్ సాగుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తుందని, జిల్లాలో 10,500 ఎకరాల సాగు లక్ష్యమని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేటి నుండి 11వరకు వారం రోజుల పాటు ఆయిల్ ఫామ్ వరంగా ప్రకటించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,410 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తయిందని, మిగిలిన 9100 ఎకరాలను సాగు చేసే విధంగా ప్రతి ఎఈఓ కృషి చేయాలని, అందుకు తగినట్లుగా రైతులకు పంటపై ప్రతి నెల స్థిరంగా నమ్మకమైన అదిక ఆధాయం ఇచ్చే సాగు అని వివరించాలని సూచించారు. ఈ ఫామ్‌లో అంతర పంటలుగా పాడి పశువులు, గొర్రెలు, మేకల, నాటు కోళ్ల పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చునన్నారు. ఒక ఎకరానికి 57 మొక్కలకు గాను కేవలం రూ. 20 చెల్లించాలని, ఒక్కో మొక్క రూ. 200 ఉంటుందని, ప్రభుత్వం రాయితీ కింద రూ. 180 చెల్లిస్తుందన్నారు. రైతుల బ్యాంకు ఖాతలో ఎకరానికి రూ. 4200 చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ రైతులకు 100 శాతం, చిన్న సన్నకారు, బిసి రైతులకు 90 శాతం రాయితీ, ఇతరులకు 80 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కార్యాలయాన్ని ప్రారంభించిన గాదరి



తుంగతుర్తి, అక్టోబర్ 04, (మనం న్యూస్): తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యలయాన్ని బుధవారం శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ కమల దంపతులు ప్రత్యేకపూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, రాష్ట్ర ఆయిల్‌పెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డీనేటర్ రజాక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుజ్జ యుగేంధర్, ఆ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): పట్టణంలోని ఓ ఆసుపత్రిలో మహిళకు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారాసాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ గండు సతీష్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు సతీష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ. రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

# తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపీణీ

హుజూర్‌నగర్/గరిడేపల్లి, అక్టోబర్ 04, (మనం న్యూస్): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో దసరా కానుకగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు చీరలు పంపీణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ చీరలను పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో రూ. 50లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపీణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దసరా పండుగ కానుకగా తెలంగాణ ప్రభుత్వం18సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ, దసరా పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వేపలసింగారంలో. మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరల పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయితీ



సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు. గరిడేపల్లిలో. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు క్రీడాసమాగ్రి, టీ షెర్ట్స్ పంపీణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలువుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, సర్పంచ్ కీత జ్యోతి రామారావు, ప్రజాప్రతినిధులు, మహిళలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 04, (మనం న్యూస్): మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో సిఎం కేసిఆర్ స్పోర్ట్స్ కిట్‌లను క్రీడాకారులకు బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సిఎం కేసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలు క్రీడాకారుల సంక్షేమానికి ఎంతో ముందు చూపుతో ఆలోచించి ఈ కిట్లను పంపిణి చేస్తున్నారని, యువత క్రీడలలో నైపుణ్యాన్ని సాధించి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టాలన్నారు. అనంతరం బతుకమ్మ చీరలను ఆ వార్డు మహిళలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టిపి ప్రసాద్, బిక్షం, సువర్ణ, సాయిప్రణయ్, జానీ, దశరథ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ చీరలు పంపిణి

రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిళ్లనుండి దసర పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ గండూరి కృపాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని 45వ వార్డులోని గండూరి జానకమ్మ ఫ్లాంట్ వద్ద బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, మహిళల భద్రత కోసం షీ టీం, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఉపేంద్ర చారీ, విజయ, సాలయ్య బిక్షం, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాదరి

తిరుమలగిరి, అక్టోబర్ 04, (మనం న్యూస్): మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి 172, అలాగే మున్సిపల్ పరిధిలోని 128 మందికి బుధవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాలులో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కూమార్ చేతులమీదుగా గృహలక్ష్మీ పథకంలో మంజురైన లబ్ధిదారులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా పథకాలు ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. దళితబంధు, బిసి, మైనార్టీలకు ఆర్థికంగా బలపడేందుకు సహాయం కింద రూ. 1 లక్ష ఆర్థిక సాయం, ఇండ్లులేని వారికి స్వంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 3 లక్షలు, ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. రైతులకు 24 గం. విద్యుత్ పంట పెట్టుబడి సాయం, బీమా, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు దక్కుతుందని తెలిపారు. ఇవి కాక కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ గొప్ప ఆలోచనతో అమలు చేసిన కేసిఆర్ అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపి




క, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతురాజు రజిని, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, ఎంపిపి స్నేహలత, నాయకులు రఘునందన్‌రావు, పాలేపు చంద్రశేఖర్, తిరుమని యాదగిరి, భాస్కర్, లక్ష్మయ్య, అధికారులు కమీషనర్ దండు శ్రీనివాస్, ఎంపిడిఓ ఉమేష్‌చారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల పాలిట దేవుడు సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- బూరుగడ్డ గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల పట్టాలు పంపీణీ

హుజూర్‌నగర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): పేదప్రజల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని అర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు పంపీణీ చేస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో. 30మంది లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పట్టాలు, ఇంటి స్థలాలులేని 220మంది పేదలకు ఇంటి స్థలాల పట్టాలు బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ. దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ఇంటి స్థల పట్టాలు, కళ్యాణలక్ష్మీ, షా



దిముబారక్, కేసీఆర్ కిట్టు, రైతుబంధు, రైతుభీమా, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలందిస్తూ పేద ప్రజల పాలిట దేవుడిగా కేసీఆర్ ఉన్నారన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మీ చెక్కులను, క్రీడాకారులకు స్పోర్ట్ కిట్‌లు పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ సలీమా రంజాన్‌బేగం, ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



హుజూర్‌నగర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో రూ. 18లక్షల రూపాయలతో నిర్మించిన రామపురం మేజర్ బ్రిడ్జి వంతెన, కరక్కాయలగూడెం గ్రామంలో రూ. 49.10లక్షల రూపాయలతో నిర్మించిన వంతెనలను బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో అంతర్గత రహదారులు, కల్వర్టు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా చేశామన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌లు కీత జయమ్మ ధనమూర్తి, అన్నెం శిరిషాకొండారెడ్డి, సలీమారంజాన్‌బేగం, ఎంపీటీసీలు మచ్చ వెంకటేశ్వర్లు, ముడెం గోపిరెడ్డి, ఎన్ఎస్పీ, పంచాయితీ రాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్ పెంచడం పట్ల హర్షం

- ఎమ్మెల్యే సైదిరెడ్డిని సన్మానించిన డీలర్ల సంఘం



హుజూర్‌నగర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌డీలర్లకు ప్రభుత్వం 1క్వింటాలకు 70శాతం నుండి 140శాతం కమీషన్ పంచుతూ జీవో జారీ చేయడం పట్ల హుజూర్‌నగర్ రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆద్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అద్యక్షులు ఇట్టిమల్ల సువార్త మధు, ప్రధాన కార్యదర్శి రంగం లింగయ్య, డీలర్లు నాగేంద్రబాబు, ధనమూర్తి, బాషా, నాగేశ్వర్ రావు, శ్రీను, రమేష్, సతీష్, సాయి, వెంకటేశ్వర్లు, రాజేష్, లింగారెడ్డి, సావిత్రి, సత్యవతి, స్వప్న, సంధ్యాలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మేళ్ళచెర్వు, అక్టోబర్ 04, (మనం న్యూస్): మధ్యాహ్న భోజన కార్మికుల సమ్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి తహశీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ. గత 30సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు చాలిచాలని వేతనాలతో నెలనెల వేతనాలు రాకున్న దుర్భర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారని జీవో 8ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 18వేల వేతనం, పీఎఫ్, ఈఎఫ్, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మీ, సైదమ్మ, నబి, ధానయ్య, సునీత, సైదులు, రామయ్య, సీత,బుజ్జి, వీరమ్మ, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీని నిర్వహించాలి

- దిష్టి బొమ్మ దహనం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 04, (మనం న్యూస్): ప్రభుత్వం 20 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీని నిర్వహించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో సిఎం కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేపట్టి మాట్లాడారు. సిఎం కేసిఆర్ 9 ఏళ్ల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులు అడుగడుగునా దగ, మోసానికి గురవుతున్నారని, అసెంబ్లీ సాక్షిగా 13 వేల ఉపాధ్యాయ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్, కేవలం 5 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి మోసం చేశారని అన్నారు. అందుకు సిఎం కేసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున పిడిఎస్‌యు తరుపున పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పుల్లూరి సింహాద్రి, భరత్, రహీం, వేణు, ప్రశాంత్, సాయి, సన్నీ, చందు, గోపిచంధు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు ఉచిత విద్యుత్‌కై కదం తొక్కిన దళితులు

- భారీ ప్రదర్శన ర్యాలీ
- విద్యుత్ ఏఈ ఎంపీడీవోకు వినతి
- సమస్యలు సాధించేవరకు రాష్ట్ర వ్యాప్త పోరుకు పిలుపు
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

నేలకొండపల్లి, అక్టోబర్ 04, (మనం న్యూస్): దళిత బంధు, గృహ వినియోగ ఉచిత విద్యుత్ సాధనకై కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం దళితులు కదం తొక్కారు. స్థానిక శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి మండల విద్యుత్ శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. 101యూనిట్ల లోపు విద్యుత్ దళిత వినియోగదారులందరికీ ఉచిత విద్యుత్తు అందించాలంటూ ఆందోళన చేశారు. ఉచిత విద్యుత్తు 300 యూనిట్లకు పెంచాలని, అధిక బిల్లులను నివారించాలని నినదించారు. అనంతరం విద్యుత్ సబ్ ఇంజనీర్ ఉషకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అక్కడ నుండి ప్రదర్శనగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన దళితులందరికీ దళితబంధు యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కే జమలా రెడ్డికి అందజేశారు. తొలుత శ్రీ. సీతారామ ఫంక్షన్ హాల్‌లో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి సదస్సును మండల నాయకులు బండి రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ హాజరై ప్రసంగించారు. సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. నేటి ఆధునిక



ప్రజాస్వామిక సమాజంలో కూడా అనేక గ్రామాలలో పెత్తందారుల క్రింద అణిచివేతకు, దాడులకు గురవుతూ సమాజానికి దూరంగా వెలి వేయబడి, సంపద, విద్య, వైద్యం, జీవనోపాధికి దూరమై, కులవివక్షత, అంటరానితనానికి గురవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వినాయకచవితి, దసరా, బతుకమ్మ వంటి అనేక ఉత్సవాలు, ఊరేగింపులలో దళితుల పట్ల వివక్షత చూపిస్తూనే ఉన్నారన్నారు. సమానత్వం, సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా 1998 అక్టోబర్ 2న ఏర్పడిన కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) దళితులకు అండగా నిలబడి, వారి హక్కుల సాధనకు అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ నియామకం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధన, జీవో నెంబర్ 1935 ప్రకారం స్మశాన వాటిక స్థలాలు సాధించడం, 342 జీవో ద్వారా ఉచిత కరెంటు, కులంతర వివాహం చేసుకున్న వారికి రెండున్నర లక్షల ప్రోత్సాహకాలు అందించడం వంటి అనేక ఫలితాలు సాధించిన అవి ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదన్నారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సాధించుకున్న సబ్ ప్లాన్ చట్టాన్ని, బడ్జెట్లో కేటాయించిన నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. దళితవాడలలో కనీస మౌలిక సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరులో లబ్ధిదారులను ఎంపిక చేసి రెండేళ్లు గడుస్తున్న నేటికీ నిధులు మంజూరు చేయకపోవడం ప్రభుత్వ అసమర్ధ విధానాలకు అద్దం పడుతుందన్నారు. అనేక కాలనీలలో స్మశాన వాటికలు లేక దళితుల అంత్యక్రియలు చేసేందుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల స్థలాలు కేటాయించిన అవి ఆక్రమణకు గురి కావడంతో పట్టించుకునే నాధుడే లేడన్నారు. గత 47 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పెంకుటిల్లు శిధిలావస్థకు చేరుకోవడంతో అవి ఎప్పుడు కూలిపోతాయేమోననే భయంతో దిక్కు తోచక బాధితులు బిక్కుబిక్కుమంటున్నారన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఆర్భాటంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి, ఇంటింటికి వెళ్లి సర్వేలు చేసి నెలలు గడుస్తున్న లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం వెనక ప్రభుత్వ కుట్ర దాగి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో దళితుల ఓట్లు దండుకునేందుకు మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దళితుల సంక్షేమం అభివృద్ధి కోసం తక్షణమే గృహలక్ష్మి పథకం క్రింద లబ్ధిదారులను ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు, ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని లేనియెడలో రానున్న కాలంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కేవీ రామిరెడ్డి, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపెట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొట్టపింజర స్టాలిన్, అధ్యక్షుడు కూరపాటి ప్రసాద్, ఉపాధ్యక్షుడు పెద్దపాక భాస్కరరావు, పెదపాక వెంకటేశ్వర్లు, తోళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ చీర

- ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



పెద్దవంగర, అక్టోబర్ 04, (మనం న్యూస్): మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ చీర అని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. బుధవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళలందరికీ పంచారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు వసంత, కొమురెల్లి, మంజుల, మాజీ వార్డు సభ్యులు సోమన్న, వెంకటయ్య, హరీష్, వల్లపు పరమేష్, మహేష్, సిఏలు రాయిపల్లి మమత, స్వాతి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

- గిరిజనులకు ఆరాధ్య దైవం కేసీఆర్
- ఎంపీ మాలోత్ కవిత



మహబూబాబాద్, అక్టోబర్ 04, (మనం న్యూస్): టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయని సీఎం కేసీఆర్ గిరిజనుల పాలిట ఆరాధ్య దైవం అని ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే, భాను శంకర్ నాయక్‌లు తెలిపారు. బుధవారం మహబూబాబాద్ మండలం సికింద్రాబాద్ తండాలో నూతన బ్రాంచ్ పోస్టాఫీస్‌ను ప్రారంభించారు. అనంతరం 20.00 లక్షల రూపాయలతో సికింద్రాబాద్ తండా గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణరాష్ట్రం సాధించుకున్న తర్వాత తండాలను గ్రామపంచాయతీలుగా అభివృద్ధి చేసి గిరిజనులకు అన్ని విధాలుగా అండదండలు ఇస్తున్నారని అందుకు సీఎం కేసీఆర్కు రుణపడి ఉండాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి సీఎం కేసీఆర్నే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లునవత్ ప్రియాంక,స్థానిక సర్పంచ్ కోడూరు రంగ నాయకమ్మ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏఎస్ఎన్ రెడ్డిసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల గ్రామ భారాస నాయకులు తదితరులు ఉన్నారు.

## సిఐటియులో చేరిన అంగన్‌వాడీ టీచర్లు



మహబూబాబాద్, అక్టోబర్ 04, (మనం న్యూస్): మండలంలోని కంబాలపల్లి సెక్టార్ అంగన్వాడీలు బిఆర్టీయు నుండి సిఐటియులో బుధవారం సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి సిఐటియు కండువాలు కప్పి సాదరంగా సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం కుంట ఉపేందర్ మాట్లాడుతూ. అంగన్వాడీల నిరవధిక సమ్మెతో పోరాటాలు ఉవ్వెత్తున జరుగుతున్న సందర్భంలో మండలంలోని అంగన్వాడీల చేరిక మరింత ఉత్సాహానిస్తుందని, పోరాడే శక్తిని పెంచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ వెలుతున్న అంగన్వాడీలను, సిఐటియు నాయకులను జిల్లాలో వివిధ మండలాల్లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రానున్న రోజుల్లో అంగన్వాడీ హక్కుల పరిరక్షణకై, కోరికల సాధనకై కృషి చేయాలని కోరారు. సిఐటియులో చేరిన వారిలో సూదనపు స్వరూప, గునిగంటి భాగ్యమ్మ, సోలం సీతారావమ్మ, భానోత్ స్వరూప, తాటి రజిత, బిల్లిపాటి ప్రమీల, సోలం కళావతి, కొప్పుల సుహాసిని, మాళోత్ సునీత, ముత్యాల రాజ్యలక్ష్మి, బాదావత్ నీలిమ, ధరావత్ పద్మ, భానోత్ వినోద, కునుమూడి స్వరూప, భూక్య శిరీష, మునిగే లక్ష్మి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి



తొర్రూర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, యువతకు క్రీడా వస్తువులు, మహిళలకు బతుకమ్మ చీరలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పంపిణీ చేశారు. ఆ తర్వాత తొర్రూరు పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పట్టణ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధికి పాటు పడుతోందన్నారు. విద్య, ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2018 మే 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకెళ్తాం

- అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య



మహబూబాబాద్, అక్టోబర్ 04, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందని అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురం అంజయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అర్బన్ సహాయ కార్యదర్శులు ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే టిఆర్ఎస్ కంటే 100 రెట్లు కంటే ఎక్కువ అభివృద్ధి చేసి పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు తెలంగాణ ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నాయని అన్నారు ఇందిరాగాంధీ పరిపాలనలో కార్యక్రమంలో పేదలకు ఇల్లు భూములు పంచారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు వైద్య సౌకర్యం అందించడంలో ముందుందన్నారు ఆరోగ్యశ్రీ 108 లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు టిఆర్ఎస్ కుటుంబ పార్టీ అని నమ్మొద్దని హెచ్చరించారు ఆరు గ్యారెంటీలు ప్రజలకు క్యారెట్టుగా ఇచ్చే బాధ్యత రాహుల్ గాంధీ తీసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో భానోత్ ప్రసాద్ నాయక్ భూక్య శ్రీను కార్తీక్ గౌడ్ వేల్పుల విష్ణు గుగులోతు రాందాస్ తోట వెంకన్న సురేష్ పిల్లి కృష్ణ చంద్ర యాకయ్య బండి ఉప్పలయ్యలకు నియామక పత్రాలు అందజేసి బాధ్యతలు అప్పగించారు.

## బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కందాల శంకుస్థాపన



నేలకొండపల్లి, అక్టోబర్ 04, (మనం న్యూస్): మండలంలోని రాయిగూడెం గ్రామంలో రాయిగూడెం నుండి మంగాపురం తండా వరకు 2 కోట్ల 22 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని రాజారాంపేట గ్రామంలో 85 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న రాజారాంపేట - బుద్ధారం బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రభాగాన నిలిపారన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, వజ్జా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



తొర్రూరు, అక్టోబర్ 04, (మనం న్యూస్ ): మండలం గుర్తూరు లో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపనలు చేసి, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. గుర్తూరు లో ఆకేరు వాగుపై చెక్ డాం నిర్మాణానికి, గుర్తూరు - ఎర్రబెల్లి గూడెం రోడ్డులో బ్రిడ్జి పనులకు, గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ది రైతు సంక్షేమ ప్రభుత్వమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని అన్నాడు. సమృద్ధిగా సాగునీరు అందజేశామని, వాగులు వంకలపై చెక్ డ్యాములు కట్టి నీటిని వృధాగా పోకుండా ఆపి భూగర్బ జలాలను పెంచామన్నారు. తాగునీటి సమస్యలు చేర్చి పరిశుద్ధమైన ఆరోగ్యకరమైన శుద్ధిచేసిన మంచి నీటిని ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రుణమాఫీ, రైతు వేదికలు, రైతు కల్లాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రతి ఎకరాకు సాగునీరు, మిషన్ భగీరథ, సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు, తారు రోడ్లు, అంతర్గత రోడ్లు, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. ఒక్క గుర్తూరు గ్రామానికి 72 కోట్లతో పలు అభివృద్ధి పనులను అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దానన్నారు. ఇకనుంచి గుర్తూరు కూడా నా ఊరే గుర్తూరు లోనే నా ఓటర్ కార్డ్‌ను తీసుకుంటానుప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలన్నారు. అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తొలుత ప్రజలు మంత్రికి బతుకమ్మలతో డప్పు వాయిద్యాలతో సంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు. యువకులు బైక్ ర్యాలీ తీశారు. బైక్ ర్యాలీలో మంత్రి స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ప్రజలని ఉత్తేజపరిచారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

- గత పనులపై సమీక్ష
- సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం
- ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



పెద్దవంగర, అక్టోబర్ 04, (మనం న్యూస్): వాడి వేడిగా ఉంటుందనుకున్న మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది, బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించినటువంటి పనులపై ఎంతవరకు పురోగతి సాధించామనే విషయంపై సమీక్షించగా, ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని సూచించారు, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలో యువతీ యువకులకు క్రీడలు నిర్వహించుటకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్‌లను జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయితో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి సర్పంచులకు, ఎంపీటీసీలకు అందజేశారు, ఈ స్పోర్ట్స్ కిట్స్‌లో క్రికెట్, వాలీబాల్, స్కిప్పింగ్, టెన్నికాయిడ్ మొదలైన వివిధ రకాల ఆట వస్తువులు ఉన్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ సయ్యద్ కుర్షిద్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు పంపిస్తున్న తల్లిదండ్రులకు వందనం

- దేశాన్ని కాపాడడం వల్లే ప్రశాంతంగా ఉంటున్నాం
- కల్నల్ శ్రీనివాసరావు, డీఎస్పీ సత్యనారాయణ



కురవి, అక్టోబర్ 04, (మనం న్యూస్): దేశ రక్షణ కోసం సగర్వంగా పనిచేయడమే లక్ష్యంగా యువతను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాదాభివందనం అంటూ , దేశ రక్షణ కోసం యువత ముందుండాలని కల్నల్ శ్రీనివాసరావు, మహబూబాబాద్ డిఎస్పి సత్యనారాయణ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ది సోల్జర్ డిఫెన్స్ ఇనిస్ట్యూట్ ద్వారా ఆర్మీకి సెలెక్ట్ అయిన 20 మంది యువతను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. డిఫెన్స్ ఇనిస్టిట్యూట్జూ ద్వార యువతకు ట్రైనింగ్ ఇవ్వడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కర్ణం సింధు వర్మ, నిఖిల్ వర్మ లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , దేశం కోసం పోరాటం చాలా గర్వకారణమని, దేశ రక్షణ కోసం ప్రతి గ్రామం నుండి యువత అధిక సంఖ్యలో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. దేశ సరిహద్దుల్లో సైనికులు వారి ప్రాణాలకు తెగించి అహర్నిశలు శ్రమించడం వల్లే దేశంలో ని ప్రజలు సురక్షితంగా ఉన్నారని సైనికుల రక్షణే లేకుంటే మన దేశ పరిస్థితి ఎలా ఉండేదో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని గుర్తు చేశారు. క్రీడలకు ప్రసిద్ధిగాంచిన కురవి మండలంలో అనేకమంది యువత దేశ రక్షణ కోసం ముందుకు రావడం ఎంతో గర్వకారణం అని వారు కొనియాడారు. ది సెల్ఫ్ డిఫెన్స్ ఇనిస్ట్యూట్ ఏర్పాటు చేయడం ప్రజల నుండి ఏదో ఆశించి కాదని, దేశ రక్షనే ధ్యేయంగా మంచి ఆశయంతో ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురవి సిఐ రమేష్, ఎస్సై గోపి, రవి, స్వామి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, వార్డు సభ్యులు నూతక్కి నరసింహారావు, పి.డి జ్యోతి, ఆర్ . శ్రీనివాస్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు బతుకమ్మ కానుకలు



మహబూబాబాద్, అక్టోబర్ 04, (మనం న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు కానుకగా ఇస్తున్న బతుకమ్మ చీరలను మహబూబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అందజేశారు .తెలంగాణ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న వాటి నుండి ప్రతి బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందజేసి ఆడపడుచులను గౌరవించుకుంటున్నామని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దసరా పండుగకు చీరలు పంపిణీ చేసి బతుకమ్మను జరుపుకునేందుకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని అన్నారు. అందుకు మనమంతా సీఎం కేసీఆర్ వెంట ఉండి ఇంకో పదికాలాలపాటు ఇలాగే బతుకమ్మలు ఆడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ డిఈ. ఉపేందర్, చిట్యాల జనార్ధన్, గద్దె రవి గోగుల రాజు కర్పూరపు పద్మ దండెబోయిన వెంకన్న విజయమ్మ, మార్నేని రఘు, బోనగిరి గంగాధర్, శివకుమార్, జన్ను మహేందర్ మెప్మా డిఎంసీ విజయ, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలకు మంత్రి శంకుస్థాపన

- 1.77 కోట్లతో సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం : మంత్రి పువ్వాడ



ఖమ్మం, అక్టోబర్ 04, (మనం బ్యూరో) : నగరంలోని పలు డివిజన్‌లలో రూ. 1.77 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ రిక్కా బజార్, గాంధీ పార్క్ వద్ద ఎల్ఆర్ఎస్ నిధులు రూ.18లక్షలుతో సిసి రోడ్లు, 22వ డివిజన్ పాకబండ, గణేష్ గుడి వద్ద రూ.12లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. రూ.20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్, 23వ డివిజన్ ఎస్పీ ఆఫీస్ రోడ్ వద్ద 15వ ఆర్థిక ప్రణాళిక నిధులు రూ. 37లక్షలతో నిర్మించిన పాకబండ పార్క్‌ను ఆయన ప్రారంభించారు. రూ.20 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ల, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద ఎస్డీఎఫ్ నిధులు రూ.70 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు డ్రెయిన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి, రూ.20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో దాదాపు అన్ని రోడ్లు, కాల్వలు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న అరకొర పనులు, కొనసాగుతున్న డ్రైన్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, ఖానాపురం హవేలీ అన్ని ప్రాంతాల్లో సమానంగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్స్, అంతర్గత సీసీ డ్రైన్స్, ప్రధాన రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా అన్ని ప్రాంతాల్లో కొత్త పార్కులు, ఉన్న పాత పార్కుల అభివృద్ధి చేసి అందులో అన్ని మౌలిక సదుపాయాలు, ఓపెన్ జిమ్ లతో పాటు అన్ని వసతులు సమకూర్చామన్నారు. అస్థవ్యస్తంగా ఉన్న నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని మంత్రి అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు, ప్రజా అవసరాల కోసం అన్ని పనులు చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కో పని చేస్తు అవసరమైన నిధులు ప్రభుత్వం నుండి తీసుకొస్తూ ఆయా పనులు పూర్తి చేశామన్నారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలతో ఖమ్మం పోటీ పడుతున్నట్లు, అభివృద్ధిలో ఇంకా పోటీపడనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు అభివృద్ధి క్రమ వరుసలో చిట్ట చివర ఉన్న ఖమ్మం నేడు అగ్ర వరుసలో నిలిపామని, అనేక జిల్లాలు, అనేక మున్సిపాలిటీలు ఖమ్మంను ఆదర్శంగా తీసుకుంటున్నాయని మంత్రి తెలిపారు. ఇక్కడ జరిగిన అభివృద్ధిని పక్క రాష్ట్రాల నియోజకవర్గాలు కూడా అచరిస్తున్నయని అంతటి ప్రగతి అతి తక్కువ కాలంలో జరిగింది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన పార్కుల నిర్మాణం కోసం ప్రత్యేక కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మ్యాన్ ఆఫ్ డి పార్క్స్ గా మంచి పేరు సాధించారని అన్నారు. హైద్రాబాద్ తరువాత ఉన్న వరంగల్, కరీంనగర్ మున్సిపాలిటీ లను పక్కకు నెట్టి హైద్రాబాద్ తరువాత రెండవ స్థానం ఖమ్మం మున్సిపాలిటీ అద్భుత ప్రగతితో సాధించిందన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం ను రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలిపేందుకు నా బాధ్యతగా పని చేస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఇఇ కృష్ణ లాల్, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, గోళ్ళ చంద్రకళ వెంకట్, మక్బూల్, పల్లా రోజ్ లీన, రుద్రగాని శ్రీదేవి, తోట ఉమా వీరభద్రం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు సిఎంఆర్ బియ్యం అందించాలి

- మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



కల్లూరు, అక్టోబర్ 04, (మనం న్యూస్): సిఎంఆర్ బియ్యం లక్ష్యం మేరకు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. కల్లూరులోని విజయ శ్రీ రైస్ మిల్, రామకృష్ణ రైస్ మిల్లులలో అదనపు కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రబి సీజన్లో రైస్ మిల్లులకు సరఫరా చేసిన ధాన్యాన్ని రైస్ ఆడించి ఎఫ్‌సిఐ గోడౌన్లకు తరలించాల్సి ఉందన్నారు. లక్ష్యం సాధించక, ఇంకా కొంత బియ్యం పెండింగ్లో ఉండడం వల్ల వారిని వెంటనే ధాన్యాన్ని ఆడించి రైస్ ను ఎఫ్సిఐ గోడౌన్లకు తరలించాలని మిల్లర్లకు సూచించారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా పౌరసరఫరాల డిటి సత్యనారాయణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీఎస్‌డబ్ల్యూఆర్‌డిసిడబ్ల్యూ ఖమ్మం కళాశాల ప్రిన్సిపల్

- బోయిన ఝాన్సీ రాణికి డాక్టరేట్



ఖమ్మం రూరల్, అక్టోబర్ 04, (మనం న్యూస్): 'తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం' ప్రిన్సిపల్ బోయిన ఝాన్సీ రాణి స్టాటిస్టిక్స్ విభాగంలో డాక్టరేట్ పొందారు. 'సమ్ ప్రాబ్లమ్స్ ఇన్ ఫోర్ కాస్టింగ్ ఫారెన్ ఎక్స్ఛేంజ్ రేట్స్ త్రో లైనర్ నాన్ లైనర్ టైమ్ సిరీస్' అన్న అంశం పైన పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ విభాగంలో ప్రొఫెసర్ ఎస్.ఏ.జ్యోతి రాణి ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఝాన్సీరాణి బోయిన సత్యనారాయణ మాలతీ దంపతులకు కొత్తగూడెం పట్టణంలో జన్మించారు. పాఠశాల విద్యను సింగరేణి కాలరీస్ గర్ల్స్ హై స్కూల్లో, సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ పీజీ కాలేజీలో డిగ్రీని, ఉస్మాని యా యూనివర్సిటీలో అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగంలో పీజీని పూర్తి చేసుకున్నారు. తాను చదివిన డిగ్రీ కళాశాలలోనే స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ లెక్చరర్‌గా 2004-2019 పనిచేశారు. 2019 తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల ఖమ్మం నందు రెగ్యులర్ జాబ్ పొంది, స్టాటిస్టిక్స్ లెక్చరర్‌గా, కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా తన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా 2019-2022వరకు నిర్వర్తించారు. 2022 ఖమ్మం కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు. స్టాటిస్టిక్స్ విభాగంలో యూనివర్సిటీ ర్యాంకులు సాధించడానికి ఎంతోమంది తమ కళాశాల విద్యార్థినులకు మార్గదర్శకత్వం వహించారు. తమ కళాశాల ప్రిన్సిపల్ మేడం లెక్చరర్‌గా, ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఇంకోవైపు పీహెచ్డీ పట్టా పొందడాన్ని చూసి కళాశాల విద్యార్థినులందరూ ఆదర్శంగా తీసుకోవాలని కళాశాల అధ్యాపకులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు, సిబ్బంది డాక్టర్ బోయిన ఝాన్సీరాణికి అభినందనలు తెలియజేస్తూ, చిరుసన్మానం చేశారు.

## స్పోర్ట్స్ కిట్లు, బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా



అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 04, (మనం న్యూస్) : అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా ఇస్తున్న బతుకమ్మ చీరలను, అలాగే స్పోర్ట్స్ కిట్స్ నీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు బుధవారం పంపిణీ చేశారు. ఏజెన్సీలోని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లోనూ క్రీడా పాంగణాలను ఏర్పాటు చేసి కిట్లు కూడా ఇస్తోందన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడాప్రాంగణాలు, కిట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్క ఆడబిడ్డ సంబురంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చీరల పంపిణిని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎమ్మార్వో జగదీశ్వర్ ప్రసాద్,జడ్పిటిసి భారత్ లావణ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుదాకర్, మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ, మామిడిపల్లి రామారావు ఎంపీటీసీలు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల ర్యాలీ

- గుత్తికోయ గ్రామాలలో అడవి సంరక్షణపై అవగాహన సదస్సు
- ఎఫ్ఆర్‌వో ద్వాలియ



మణుగూరు, అక్టోబర్ 04, (మనం న్యూస్) : మణుగూరు నందు అటవీశాఖ అక్టోబర్ 2 నుండి 7 తారీకు వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా 4 తేదీన మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీస్ నుండి భారీ బైక్ ర్యాలీ చేపట్టి అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం నిర్వహించారు. తదుపరి ర్యాలీ గా గుత్తికోయ గ్రామాలకు వెళ్లి అడవుల సంరక్షణ, వన్య ప్రాణులను వేటాడడం, వన్యప్రాణాలు ఎలాంటి హాని తల పెట్టవద్దని, ఇంకా ఉచ్చులు వేయడం కరెంటు పెట్టడం వంటివి, చెట్లను నరకడం లాంటివి చేస్తే చట్టరీత్యా నేరమని తెలియజేశారు. అడవులను వన్యప్రాణాలను రక్షించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు తుది జాబితాను విడుదల చేసిన కలెక్టర్

- జిల్లాలో ని1095 పోలింగ్ కేంద్రాల్లో 945094 మంది ఓటర్లు
- 461315 మంది పురుషులు, 483741 మంది మహిళలు
- 38 మంది ట్రాన్స్ జండర్లు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 04, (మనంప్రతినిధి): బుధవారం ఓటరు తుది జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2 ప్రణాళిక పూర్తి అయ్యిందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ఓటరు జాబితా సవరణ, ముసాయిదా ఓటరు జాబితా విడుదల, జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేకంగా ఓటు నమోదుకు శిభిరాల నిర్వహణ, ఓటు నమోదు, తొలగింపులు, మార్పులకు దరఖాస్తులు స్వీకరణ వంటి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో గత నెల 19వ తేదీ వరకు మొత్తం68,703 దరఖాస్తులు రాగా క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అంతర్జాలంలో నిక్షిప్తం చేసినట్లు చెప్పారు. దాని ఆధారంగా తుది ఓటరు జాబితాను రూపొందించామని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకర్గాలలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో 9,45,094 మంది ఓటర్లున్నట్లు చెప్పారు. వీరిలో 4,61,315 మంది పురుషులు, 4,83,741 మంది మహిళలు, 38 మంది ట్రాన్స్ జండర్లు ఉన్నట్లు చెప్పారు. ఓటరు జాభితాలో 14,130 మంది దివ్యాంగులు, 22,096 మంది 18-19 వయస్సు గ్రూపు వారు, 13,082 మంది 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులను గుర్తించినట్లు చెప్పారు. ఎన్ ఆర్ ఐలు 43 మంది, 731 సర్వీస్ ఓటర్లున్న ఉన్నట్లు చెప్పారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

### నియోజకవర్గాల వారీగా.....

పినపాక (ఎస్ టి) నియోజకవర్గంలో 144 ప్రాంతాలలో 241 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 95,704 పురుష ఓటర్లు, 98,235 మహిళా ఓటర్లు 4 ఇతరులు మొత్తం 1,94,943 ఓటర్లు ఉన్నారు. ఇల్లందు ( ఎస్ టి) నియోజకవర్గంలో 172 ప్రాంతాలలో 241 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 1,05,485 మంది పురుష ఓటర్లు, 1,09,040 మహిళా ఓటర్లు 2 ఇతరులు మొత్తం 2,14,527 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగూడెం (జనరల్) నియోజకవర్గంలో 137 ప్రాంతాలలో 253 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 1,14,995 పురుష ఓటర్లు, 1,21,886 మహిళా ఓటర్లు, 22 ఇతరులు మొత్తం 2,36,903 మంది ఓటర్లు ఉన్నారు. అశ్వారావుపేట (ఎస్ టి) నియోజకవర్గంలో 124 ప్రాంతాలలో 184 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 75,080 మంది పురుష ఓటర్లు, 78,671 మహిళా ఓటర్లు, 6 ఇతరులు మొత్తం 1,53,757 మంది ఓటర్లు ఉన్నారు. భద్రాచలం (ఎస్ టి) నియోజకవర్గంలో 121 ప్రాంతాలలో 176 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 70,051 మంది పురుష ఓటర్లు, 75,909 మహిళా ఓటర్లు, 4 ఇతరులు మొత్తం 1,45,964 ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ప్రకటించారు.

## గుర్తింపు సంఘం ఎన్నికలకు మోకాలడ్డుతున్న బిఆర్ఎస్, టిబిజికెఎస్

- కార్మిక సంఘాలు యాజమాన్యానికి తొత్తుగా మారడి సిగ్గుచేటు
- వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 04, (మనంప్రతినిధి): సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, అధికార పార్టీ అనుమంద సంఘం టిబిజికెస్ మొకాలడ్డుతున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ఆరోపించారు. స్థానిక శేషగిరిభవన్లో బుధవారం జరిగిన కార్పోరేట్ బ్రాంచి జరనల్బాడీ సమావేశం ఎస్.వి.రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా హాజరైన రంగయ్య మాట్లాడుతూ సంస్థలో గుర్తింపు సంఘంగా పనిచేసి తాజాగా పదవి విరమణ పొందిన టిబీజికెఎస్ సంఘం కార్మికుల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని, కార్మికుల సమస్యలను, సంస్థ మనుగడను విస్మరించి పైరవీలకే పరిమితమైన ఈ సంఘాన్ని కార్మికులు నమ్మే పరిస్థితి లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన కారుణ్య నియామకాలు, పేరు మార్పిడి, నూతన భూగర్భగనులు వంటి అనేక హామీలు అమలు చేయకపోవడం వల్లే ఓటమి భయంతో ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. సింగరేణిలో సరైన గుర్తింపు సంఘం లేకపోవడం వల్ల కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెల్లే నాధుడే లేడన్నారు. ఆరేండ్లుగా జేసిసి సమావేశాలు జరపకుంటే కార్మికుల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో నుంచి 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని కార్మికులు,కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేవలం 32శాతం మాత్రమే ప్రకటించి చెతులు దులుపుకున్నారని, నికర లాభాల్లో నుంచి కాకుండా ట్యాక్సులు మినహాయించి మిగిలిన లాభాల్లో నుంచి కార్మికులకు వాటా చెల్లించడం సిగ్గుచేటన్నారు. చెల్లించిన వాటా నుంచి ప్రతీ కార్మికుడి నుంచి ట్యాక్సుల రూపంలో వేలాది రూపాయలు మినహాయించుకొని తీరని అన్యాయం చేశారన్నారు. దేశవ్యాప్త బొగ్గుగని కార్మికుల సమస్యల పరిష్కారంకోసం ఈ నెల 12, 13, 14 తేదీల్లో 72గంటల సమ్మె చేపడుతున్నామని అందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచా సమావేశంలో యూనియన్ నాయకులు వంగా వెంకట్, కె.రాజేంద్ర ప్రసాద్, రాము, సోమయ్య పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత
- కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక




కరకగూడెం, అక్టోబర్ 04, (మనం న్యూస్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నడుస్తుందని,లబ్ది పొందిన ప్రతి ఒక్కరు కేసిఆర్‌ని గుర్తుంచుకోవాలనికరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు. బుదవారం ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు కరకగూడెం మండలంలోని కరకగూడెం గ్రామ పంచాయతీలో స్థానిక తహసిల్దార్ నరేష్ అధ్యక్షతన ఎంపీపీ రేగా కాళిక చేతుల మీదుగా 22 మంది లబ్ధిదారులకు 22,02,552 రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ నాయకత్వంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతు బీమా, కేసిఆర్ కిట్టు,పోడు భూములకు పట్టాలు, ఆసరా పింఛన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఊకే రామనాథం, స్థానిక ఎంపీటీసీ యలిపెద్ది శైలజ, సర్పంచులు పాయం నర్సింహారావు,ఇర్ప విజయ్, కుంజ వసంత రావు, పోలెబోయిన నర్సింహారావు, తాటి సరొజిని, గొగ్గల నాగమణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు గుడ్ల రంజిత్, నిట్టా ప్రభాకర్, చిట్టిమల్ల ప్రవీణ్, గొగ్గల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'అంతర్జాతీయ జంతు సంరక్షణ దినోత్సవ' వేడుకలు




ఖమ్మం, అక్టోబర్ 04, (మనం న్యూస్) : ఖమ్మంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో ప్రపంచ జంతు సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ జంతు సంరక్షణ దినోత్సవాన్ని ప్రతి ఏడాది అక్టోబర్ 4న జరుపుకుంటున్నామంటూ, మనుషుల స్వార్థానికి అరణ్యాలు, అరణ్యాలనే ఆవాసం చేసుకున్న ఎన్నో జంతువుల మనుగడకు ప్రమాదం కలుగుతోందని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న మానవ అవసరాలతో వాతావరణ కాలుష్యం జరిగి, జీవజాతులు, సహజ వనరులలో జీవవైవిద్యాన్ని దెబ్బతీస్తున్నాయని, అందుకే రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు జంతువుల సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. 'అడవులను రక్షించండి జంతువులను కాపాడండి' అంటూ వివిధ జంతువుల వేషాధారణలో వచ్చిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖాధికారి మరియన్న



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 04, (మనం ప్రతినిధి): పండ్ల తోటలలో పిండినల్లి, ఆశించి పంట నష్టం చేస్తున్నందున తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖాధికారి జినుగు మరియన్న రైతులకు పలు సూచనలు అందచేసారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో సాగులోవున్న పండ్లతోటలు, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, జామ, బొప్పాయి, అరటి, కూరగాయల పంటలను సదర్శించి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న పలు సూచనలు సాంకేతిక సలహాలు తెలియజేశారు.రైతుల కు విజ్ఞప్తి ఈ పిండి పురుగులు అన్నీ రకాల మొక్కలను ఆశిస్తుందని, అనేక కలుపు మొక్కలు పిండి పురుగులకు ప్రత్యామ్నాయ ఆవాసాలుగా పనిచేసే అవకాశం వున్నందున, పంట పొలాల చుట్టూ మరియు గట్ల మీద కలుపు లేకుండా చూసుకోవాలని, పిండినల్లి ఆశించిన బాగలు ఎదగవని, పూత, పిందె రాలుతుందని. మంగు ఏర్పడుతుందని మరియన్న తెలిపారు.పిండినల్లి ఆశించిన బాగలను కత్తిరించి నాశనం చేయాలని, పిండినల్లి నివారణకు ఎసిఫేట్1 గ్రాము/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, బాగా కుళ్లిన ఎరువు (ఎఫ్ వై ఎం) లేదా కంపోస్ట్, ఎకరానికి 200 కేజీల వేప చెక్కను మరియు 500 కేజీల వర్మి కంపోస్ట్ అందించాలని రైతులకు సూచించారు. రైతులు ఉద్యాన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న ఆయిల్ పామ్ రాయితీలు, పండ్ల తోటల రాయితీలు పొందాలని మరియన్న విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

- అబివృద్ధికి యువత తోడవ్వాలి
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



భీంగల్, అక్టోబర్ 04, (మనం న్యూస్): భీంగల్ మండలంలోని తండాలు, గ్రామాల్లో సుమారు 40 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపనలు చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో గత నెలలుగా వందల కోట్లతో అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతుందని అన్నారు. బుధవారం ఒక్కరోజే సుమారు 40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. కొంత మంది కేంద్ర నిధులు అని అజ్ఞానంతో అసత్యాలు మాట్లాడుతున్నారని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టిన టాక్స్ నుంచి తిరిగి కొన్ని నిధులు రాష్ట్రానికి ఇస్తారని అది అన్ని రాష్ట్రాలకు హక్కుగా ఇచ్చేవే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రూ. పన్ను చెల్లిస్తే అభివృద్ధి కోసమని 40 రూ. మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుండి తిరిగి ఇస్తారని ఉదహరించారు. అవి కూడా స్థానిక ఎమ్మెల్యే ప్రపోజల్ పెడతారని, తన విచక్షణాధికారం మేరకు ఏ పనులు పెట్టాలనేది ప్రజల అభీష్టం మేరకు ఎమ్మెల్యే నిర్ణయం ప్రకారం ఉంటుందని వివరించారు. విమర్శించే వారికి అవగాహన లేకుండా మా నిధులే అంటారని,అవి రాష్ట్రానికి హక్కుగా వచ్చే నిధులు అని అప్పనంగా వచ్చినవి కావని, ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని తేల్చి చెప్పారు. బాల్కొండ నియోజకవర్గంలో తాను అభివృద్ధి కోసం వేసిన శిలాఫలకాలు లెక్కపెట్టడానికే ప్రతిపక్షాలకు 5ఏళ్లు పడుతుందని ఎద్దేవా చేశారు. శిలాఫలకాలు ఎన్నో నెంబర్ వేసుకుని వస్తె చర్చకు సిద్ధమన్నారు. బీజేపీ,కాంగ్రెస్ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, యువత వారి మాయ మాటల మత్తులో పడొద్దని సూచించారు. మంచి చెడు అభివృద్ధిపై ఆలోచన చేసే శక్తి యువతకుందని, అబివృద్ధికి యువత తోడై, మంచి వైపు నిలబడాలన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, అసత్య ఆరోపణలు చేసినా బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. మీ అభివృద్ధి కోరుకునే మీ బిడ్డను. నన్ను కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అని, మళ్ళీ తనను ఆశీర్వదించాలని మంత్రి వేముల ప్రజలను కోరారు. మంత్రి వెంట హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా. మదుశేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, రైతు నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీవి అసత్యపు ఆరోపణలు

- కెసిఆర్ చరిష్మాను చూసి తట్టుకోలేకపోతున్నారు
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



భీంగల్, అక్టోబర్ 04, (మనం న్యూస్): నిజామాబాద్ సభలో ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడాడని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భీంగల్ మండలం సికింద్రాపూర్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసిఆర్ పై ప్రధాని మోడీ అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మీద ప్రధాని ఆరోపణలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. కేసిఆర్‌పై చేసిన అవినీతి ఆరోపణలకు ఆధారాలు చూపెట్టకుంటే మోడీ యావత్ తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా కెసిఆర్‌కు పెరుగుతోన్న చరిష్మాను చూసి బిజెపి నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. అసలు మోడీనే అత్యంత అవినీతి పరుడని అంతర్జాతీయ మీడియా సంస్థలు కోడై కూస్తున్నాయన్నారు. దేశంలో ప్రభుత్వ సంస్థలన్నీ తన మిత్రుడు అదానికీ అప్పనంగా కట్టబెడుతున్నడని, ఆస్ట్రేలియా బొగ్గు గనులు, శ్రీలంకలో పవర్ ప్రాజెక్ట్ పనులు ప్రధాని మోడీ ప్రమేయం తోనే వచ్చాయని ఆ దేశంలో ఉన్నత స్థాయి వ్యక్తులే బహిరంగంగా మాట్లాడారని,అక్కడి దేశ ప్రజలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి నిరసనలు చేశారన్నారు. మోడీ సచ్చీలుడైతే నిజాలను నిరూపించాలని డిమాండ్ చేశారు. 12 లక్షల కోట్ల రూపాయల దేశ ప్రజల సొమ్మును తన కార్పొరేట్ మిత్రుల కోసం రుణ మాఫీ చేశారని, అలా అక్రమంగా వచ్చిన సొమ్ముతో ఎనిమిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కుల్చారని వేముల ఆరోపించారు. తెలంగాణలో ఒక్కోఎమ్మెల్యేకు 100 కోట్లు పెట్టి కొంటామని బీజేపీ పంపిన స్వాములు వీడియో రికార్డు మాటలు దేశమంతా చూసిందన్నారు. అవినీతికి కేరాఫ్ మోడీ అని దుయ్యబట్టారు. కేసిఆర్ ఎన్డీయేలో కలుస్తా అన్నాడని ఓ కట్టుకథ అల్లి బహిరంగ సభలో చెప్పడం మోడీ చౌకబారు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. కేటీఆర్ సీఎం కావడానికి మోడీ ఆశీర్వాదం అవసరం లేదని, తమకు 100 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని సీఎం కావడానికి 60 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం సరిపోతుందని ఆయన తెలుసుకోవాలని సూచించారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి వేముల



భీంగల్, అక్టోబర్ 04, (మనం న్యూస్): పట్టణంలో నిర్వహించనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా 100 పడకల హాస్పిటల్ అప్రోచ్ రోడ్ అభివృద్ధి పనుల శంకుస్థాపన , భీంగల్ వేల్పూర్ రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఎక్స్ టెన్షన్ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా మోర్తాడ్ భీంగల్ రోడ్ పై కల్వర్టు నిర్మాణం, మదరసా గ్రేవ్ యార్డ్ ప్రారంభోత్సవం, పురానిపేట్ రోడ్‌పై కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన, నందిగల్లీ స్మశాన వాటిక ప్రారంభోత్సవం, భీంగల్- ముచ్కూర్ రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఎక్స్ టెన్షన్ పనుల శంకుస్థాపన, బోయిగల్లీ స్మశాన వాటిక, బోదిరె గల్లి స్మశాన వాటిక ప్రారంభోత్సవం, భీంగల్ బైపాస్ బిటి రోడ్ పనుల శంకుస్థాపన, బడా భీంగల్ రోడ్ వైపు రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఎక్స్ టెన్షన్ పనుల శంకుస్థాపన, పాత పోలీస్ స్టేషన్ వద్ద మున్సిపాలిటి పార్క్ ప్రారంభోత్సవం, రాథం చెరువు ట్యాంక్ బండ్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అవినీతి జరుగుతోంటే కేంద్రం ఏం చేస్తోంది..?

- సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అన్యాయం
- ఎమ్మెల్యేల జోక్యం వల్ల అనర్హులకు అందలం
- బిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



చిగురుమామిడి, అక్టోబర్ 04, (మనం న్యూస్): తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని వ్యాఖ్యానించిన ప్రధాని నరేంద్ర మోడీ వాటిని అరికట్టేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు సమాన న్యాయం జరిగేలా వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, తెలంగాణాను కుటుంబ పాలనతో దోచుకుంటున్నారని, ఈ ప్రాంత ప్రజలను నిలువునా దగా చేస్తున్నారని వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌కు కెసిఆర్ డబ్బులు పంపారని ప్రధాని ఆరోపణలు చేయడం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా లక్షల కోట్ల అవినీతి జరిగిందని స్వయానా హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించడం ప్రజలు గమనిస్తున్నారని, అంత అవినీతి జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వంలో కీలక వ్యక్తులుగా వాటిపై ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్, బిజెపి ఒకటేనని బిఆర్ఎస్ ఆరోపణలు చేస్తుందని రాష్ట్రంలో ఈ పార్టీల వల్ల ప్రజలు గందరగోళానికి గురవుతున్నారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు ఏర్పాటు చేశామని బిజెపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రాజెక్టులకు జాతీయ హోదా లాంటి అంశాలను మరిచారని విభజన హామీ చట్టాలను అమలు చేయలేదని చాడ గుర్తు చేశారు. రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపికి అధికారం రావడం కల్ల అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలులో అర్హులైన అసలైన నిరుపేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల కేటాయింపులో ఎమ్మెల్యేల జోక్యం తీవ్రమవుతుండడంతో సంక్షేమ పథకాలు అనర్హుల పాలవుతున్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, గతంలో సంక్షేమ పథకాలను గ్రామసభల ద్వారా అర్హులైన పేదలకు గుర్తించి వారికి అందించే వారని అందుకు విరుద్ధంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. దాన్ని నిలువరించవలసిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉందని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు అందే స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గూడెం లక్ష్మి, అందే చిన్నస్వామి, ముద్ర కోల రాజయ్య, మాజీ మండల కార్యదర్శులు తేరాల సత్యనారాయణ, ఎనగందుల రాజయ్య, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు రాకం అంజవ్వ తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆస్పత్రి అంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నారు

- ఆస్పత్రికి తగిన సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం విఫలం
- కనీస వసతులు కరవై రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- మోసపూరిత ప్రకటనలతో జీవన్‌రెడ్డి పబ్బం గడుపుతున్నారు
- కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి
- ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన కాంగ్రెస్ బృందం



ఆర్మూర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రిని వంద పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి పరిచామని ప్రకటించుకుంటోన్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాటల్లో నిజం లేదని కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేళ్లుగా ప్రకటనలకే పరిమితం అవడమే తప్ప, ఆసుపత్రిలో కనీస వసతులను కల్పించడంలో ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వినయ్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ బృందం బుధవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి ఆసుపత్రిలోని రోగులు, సిబ్బంది, ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగరాజును కలిసి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతు ఆసుపత్రి విషయంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి 100 పడకల ఆసుపత్రిగా మార్చానని ప్రకటిస్తూ గత తొమ్మిదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కావడం మాటలా ఉంచి, కనీస వసతులు కూడా కరవయ్యాయన్నారు. 100 పడకల ఆసుపత్రిగా మారితే దానికి అనుగుణంగా 45 మంది డాక్టర్లు ఉండాలని, కాని ప్రస్తుతం 15 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఇందులో 12 మంది డాక్టర్లు వేరే ఆసుపత్రిల నుండి డిప్యూటేషన్ పై వచ్చిన వారేఅని తెలిపారు. స్టాఫ్ నర్సులు, నర్సులు కలిసి 60 మందికి పైగా ఉండాల్సి ఉండగా, కేవలం 20 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. ఆస్పత్రిలో స్కానింగ్ సౌకర్యం లేదని, ల్యాబ్ అసిస్టెంట్లు, థియేటర్ అసిస్టెంట్లు, ఫార్మసిస్టులు లేరని, బ్లడ్ బ్యాంక్ కూడా లేదన్నారు. రోగులను తీసుకెళ్లటానికి వీల్ చైర్లు కూడా ఆస్పత్రిలో లేకపోవటం సిగ్గు చేటు అని అన్నారు. ప్రసూతి సేవలు తప్ప మిగతా ఎటువంటి సేవలు, ఆపరేషన్లు ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించడం లేదని, ఎమర్జెన్సీ అయితే నిజామాబాద్‌కు పంపుతున్నారని వినయ్ రెడ్డి తెలిపారు. పట్టణంలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువ ఉందని వాటి బారిన పడ్డ వారికి మందులు కూడా అందుబాటులో లేవన్నారు. 24 గంటల పాటు ముఖ్యమంత్రి వెంట ఉండే జీవన్ రెడ్డి ఆసుపత్రికి సదుపాయాలు కల్పించటంలో విఫలమయ్యారని విమర్శించారు. చిత్త శుద్ధితొ పని చేస్తే ఇప్పుడు కుక్కర్లు పంపిణీ చేసే పరిస్థితి జీవన్‌రెడ్డికి రాకపోయేది అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమం పేరిట ప్రజలను మోసం చేస్తోన్న జీవన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబ గౌడ్, మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీద్, జిమ్మి రవి, మందుల పోశెట్టి, అబ్దుల్ ఫయామ్, మీసాల రవి, కర్ణం గంగాధర్, పురుషత్తం,నర్సారెడ్డి, రాజారెడ్డి, గంగాధర్, ఉస్మాన్, బాల కిషన్, మెహబూబ్, పెద్ద పోశెట్టి, పాషా, హబీబ్, వాసీం, ప్రవీణ్, సునీల్, బారి, అలీమ్,బంద ప్రసాద్, అమృత్, భగత్, అభినవ్, భోజందర్, రాజక్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 04, (మనం న్యూస్): ఆర్మూర్ నియోజక వర్గంలోని గ్రామాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందున్నందున మరోసారి తనను గెలిపించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆలూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తాంబూరి శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, రైతు బంధుతో పాటు అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆలూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆలూర్ లో వంతెనలు బీటీ రోడ్లు కుల సంఘాలకు కమిటీ భవనాలకు నిధులు కేటాయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాయమాటలను నమ్మవద్దని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సొసైటీ చైర్మన్ తాంబూరి శ్రీనివాస్‌తో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజేశ్వర్, సర్పంచులు గడ్డం సరోజ గంగారెడ్డి, గంజి నరసయ్య, ఇందూరు సాయన్న, బండమీది జమున గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి మల్లేష్, లినిత మహేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ లోకముత్యం రెడ్డి వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇట్టడి లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేసి ముత్తేన్న, బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కలిగోట గంగాధర్, సొసైటీ సీఈఓ తొర్తి మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా తులసి మాధవి ఠాగూర్



భీంగల్, అక్టోబర్ 04, (మనం న్యూస్): సామాజిక తెలంగాణ బీసీ ఐక్య కూటమి రాష్ట్ర అధ్యక్షులు పిల్లల మర్రి వెంకటేశ్వర్లు మరియు సామాజిక తెలంగాణ బిసి ఐక్య కూటమి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోవింద సురేష్ ఆధ్వర్యంలో తులసి మాధవి ఠాగూర్ ని సామాజిక తెలంగాణ బీసీ ఐక్య కూటమి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సంధర్భంగా తులసి మాధవి ఠాకూర్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ బీసీ ఐక్య కూటమి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులుకి మరియు బీసీ ఐక్య కూటమి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోవింద సురేష్ నేతకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు మడుపు స్వప్న, సామాజిక తెలంగాణ బీసీ ఐక్య కూటమి వివిధ జిల్లాల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మురిగిపోతుంది
- స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం



లింగాల ఘన్‌పూర్, అక్టోబర్ 04, (మనం న్యూస్) : ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మాట నిలబెట్టుకుంటా అని స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలో చీటూరు, కుందారం, క్రిష్ణగూడెం, లింగాల ఘనపురం, బండ్లగూడెం, నాగారం గ్రామాలల్లో ఆయన పర్యటించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు మురిగి పోతుందని, కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మవద్దు అని అన్నారు. కుడి కాల్వ పనులు పూర్తి చేసి చెరువులను నింపుతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపిటిసి లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాకు ఇండ్లు రాలేదు, ఏమి రాలే ..**

కుందారం గ్రామంలోని మహిళలు మాట్లాడుతూ గతంలో ఉన్న ఎమ్మెల్యే మాకు మూడు వేల ఇండ్లు మంజూరు చేసారని, ఇంతవరకు ఇండ్లు ఇండ్లు లేవు, ఏమి ఏమి లేవు అని వాపోయారు. వెంటనే కడియం శ్రీహరి మాట్లాడు నేను మాటమీద నిలబడే నాయకుడిని, నేను మాట ఇస్తే తప్పనని నేను గెలిసిన వెంటనే మీకు మూడు వేలకు, మూడు వేలు కలిపి మొత్తం ఆరు వేలు ఇండ్లు ఇస్తానని అన్నారు. నన్ను నమ్మి ఓటు వేసి ఆశీర్వదించండి అని కోరారు.

## బాధితునికి ఎల్‌ఓసి అందజేత

- మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ పల్లా



నర్మెట్ట, అక్టోబర్ 04, (మనం న్యూస్) : నర్మెట్ట మండలంలో ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న కానుగంటి సుఖేష్ రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుండగా స్థానిక నాయకులు ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజు రెడ్డి విషయాన్ని పల్ల రాజేశ్వర్ రెడ్డి దష్టికి తీసుకెళ్లగా స్పందించిన పళ్ళ రాజేశ్వర్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి ని బుధవారం అందజేశారు. సుఖేష్ కుటుంబ నేపథ్యం తడు పేదరికం అతనికి 8 నెలల బాబు ఉన్నట్లు సమాచారం ఈ సందర్భంగా నర్మెట్ట ఇప్పలగడ్డ, గుంటూరుపల్లి గ్రామ ప్రజలకు కతజ్ఞతలు తెలియజేశారు.

## తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 04, (మనం న్యూస్): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో కమ్యూనిస్టులపై, అభ్యుదయ వాదులపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్ధి పొందేందుకు సోషియల్ మీడియాను బిజెపి వాడుకుంటుందని విమర్శించారు. ఆ పార్టీ చేస్తున్న తప్పుడు కట్టు కథలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్య ప్రచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ మట్టిపెల్లి సైదులు, నరసింహారావు, గోపి, శ్రీకాంత్, రవి, వెంకన్న, అంజిబాబు, నరసయ్య, సతీష్, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వాయుసేన చేతికి తొలి తేజస్ ట్విన్ సీటర్ విమానం

బెంగళూరు, అక్టోబర్ 4 : పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ ట్విన్ సీటర్ తొలి విమానాన్ని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ భారత వాయుసేనకు అందజేసింది. బెంగళూరులోని హాల్ ప్రధాన కార్యాలయంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీర్ చౌధరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వాయుసేన శిక్షణ అవసరాల అనుగుణంగా ఇద్దరు కూర్చునేలా దీన్ని అభివృద్ధి చేశారు. అత్యవసర సమయంలో పూర్తిస్థాయి యుద్ధ విమానంగా పనిచేసే సామర్థ్యం తేజస్ ట్విన్ సీటర్‌కు ఉందని హాల్ తెలిపింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ విమానాలు భారత ఏరోస్పేస్ సామర్థ్యానికి ప్రతీకని హాల్ పేర్కొంది. వీటిలో స్టాటిక్ స్టెబిలిటీ, క్వాడ్రాప్లెక్స్ ఫ్లై-బై-వైర్ ఫ్లైట్ కంట్రోల్, కేర్‌ఫ్రీ మేనొవరింగ్, ఆధునిక గ్లాస్ కాక్‌పిట్, ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఏవియోనిక్స్ సిస్టమ్స్, అత్యాధునిక ఎయిర్‌ఫ్రేమ్ వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపింది. ఇలాంటి ఫీచర్లు కలిగిన యుద్ధ విమానాలు ప్రపంచంలో కొన్ని దేశాలు వద్ద మాత్రమే ఉన్నాయని, తేజస్ రాకతో వాటి సరసన భారత్ కూడా నిలిచిందని వెల్లడించింది. వర్ధమాన పైలట్లను ట్విన్ సీటర్ పైలట్ల నుంచి పూర్తిస్థాయి ఫైటర్ పైలట్లుగా మార్చాలనే వ్యూహాత్మక లక్ష్యంతో వీటిని డిజైన్ చేసినట్లు తెలిపింది. మొత్తం 18 ట్విన్ సీటర్ తేజస్ యుద్ధ విమానాలను వాయుసేన కోసం కంపెనీ తయారుచేయనుంది. తొలి విడతలో భాగంగా 2023-24 మధ్య కాలంలో ఎనిమిది విమానాలను వాయుసేనకు అందివ్వనుంది. 2026-27 మధ్య మిగిలిన రెండు విమానాలను సిద్ధం చేయనుంది.

## లిక్కర్ స్కాంలో స్పీడ్ పెంచిన ఈడీ..

- ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అరెస్ట్



న్యూఢిల్లీ, అక్టోబర్ 4 : దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్ చేసింది. దీంతో, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. వివరాల ప్రకారం.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆప్ సర్కార్‌కు మరో షాక్ తగిలింది. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌ను బుధవారం ఈడీ అరెస్ట్ చేసింది. కాగా, ఈడీ అధికారులు బుధవారం ఉదయం నుంచి సంజయ్ సింగ్ నివాసంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో లిక్కర్ స్కాంలో సంబంధం ఉన్న పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సంజయ్ సింగ్ను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. మరోవైపు.. సంజయ్ సింగ్ ఇంట్లో ఈడీ సోదాలు చేస్తున్న సందర్భంగా ఆప్ ఎంపీ నివాసం వద్ద ఆయన మద్దతుదారులు నిరసనలు తెలిపారు. ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాం దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను విచారించిన విషయం తెలిసిందే. మరోసారి విచారణకు రావాలని కూడా ఇటీవలే నోటీసులు ఇచ్చింది.

## వెలువడిన ఓటర్ల జాబితా

న్యూఢిల్లీ: అక్టోబర్ 4: రేపో మాపో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. ప్రక్షాళన అనంతరం మొత్తం 22,02,168 ఓట్లను తొలగించినట్లు తెలిపింది. తొలిగించిన ఓట్లు పోగా తెలంగాణలో ప్రస్తుతం 3,17,17,389 ఓట్లు ఉన్నాయి. మొత్తం ఓటర్లలో ట్రాన్స్‌జెండర్లు 2,557 మంది ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 15,338 మంది, ఓవర్సీస్ ఓటర్లు 2,780 మంది ఉన్నట్లు జాబితాలో పేర్కొన్నారు. ఇక 3.17 కోట్లకు పైగా ఉన్న ఓట్లలో మహిళా ఓటర్లు 1,58,43,339 మంది ఉండగా, పురుష ఓటర్లు 1,58,71,493 మంది ఉన్నట్లు ఓటర్ల జాబితా స్పష్టంచేసింది. కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మరో రెండు మూడు రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల బృందం హైదరాబాద్‌కు చేరుకుని ఎన్నికల ఏర్పాట్లపై అధికారులు, వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నది. ఎన్నికల బృందం మూడు రోజుల పర్యటన రేపటితో ముగియనుంది. ఆ తర్వాత తెలంగాణ ఎన్నికలపై ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో మోగుతున్న

# మరణ మృదంగం

### 24 గంటల్లోనే 14 మంది మృతి

మహారాష్ట్ర, అక్టోబర్ 4: మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణ మృదంగం కొనసాగుతోంది. వివిధ కారణాలతో రోగులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నారు. మొన్న నాందేడ్ ఆసుపత్రిలో 31 మంది రోగులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత శంభాజీనగర్‌లోని జీఎంసీహెచ్‌లోనూ పలువురు రోగులు మృత్యువాతపడ్డారు. తాజాగా రాష్ట్రంలోని మరో రెండు ఆసుపత్రుల్లోనూ అదే పరిస్థితి నెలకొంది. నాగ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 24 గంటల వ్యవధిలో 14 మంది మరణించినట్లు ఆసుపత్రి అధికారులు బుధవారం వెల్లడించారు. ఆసుపత్రిలో 1900 పడకల సామర్థ్యం ఉందని, రోజూ సగటున 10 నుంచి 20 మంది రోగులు మరణిస్తున్నారని జీఎమ్‌సీహెచ్ డీన్ డాక్టర్ రాజ్ గజ్భియే తెలిపారు. అదేవిధంగా, నగరంలోని ఇందిరా గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 24 గంటల్లో తొమ్మిది మరణాలు సంభవించినట్లు ఆసుపత్రి సీనియర్ వైద్యులు తెలిపారు. ఈ ఆసుపత్రిలో 800 పడకల సామర్థ్యం కలిగి ఉందని, ప్రతిరోజూ సగటున ఆరుగురు రోగుల మరణిస్తున్నట్లు వివరించారు. కాగా, ఆ రెండు ఆసుపత్రుల్లో కలిసి 24 గంటల వ్యవధిలో మొత్తం 23 మరణాలు నమోదయ్యాయి. కొద్దిరోజుల క్రితం థాణే ఆసుపత్రిలో 36 గంటల్లో 22 మంది రోగులు మరణించిన ఘటన మరవకముందే.. మొన్న నాందేడ్‌లో అలాంటిదే మరో ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 48 గంటల వ్యవధిలో ఏకంగా 31 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయినవారిలో 12 మంది నవజాత శిశువులు ఉండటం అందర్నీ కలిచివేసింది. ఆ తర్వాత ఛత్రపతి శంభాజీనగర్‌లోని జీఎంసీహెచ్‌లో 24 గంటల్లో 18 మరణాలు నమోదయ్యాయని ఓ అధికారి తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మూడు రోజుల వ్యవధిలోనే వివిధ కారణాలతో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఆసుపత్రుల్లో రోగుల వరుస మరణాలపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వ దవాఖానాల్లో వసతులలేమి, సిబ్బంది కొరతే ఈ మరణాలకు కారణమని బాధిత కుటుంబాలు, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలంటూ విమర్శిస్తున్నారు.



# ఓబీసీ గణన చేపట్టాల్సిందే..

### మల్లికార్జున ఖర్గే డిమాండ్



రాయ్‌గడ్, అక్టోబర్ 4: వెనకబడిన తరగతుల గణన చేపట్టాలని కాంగ్రెస్ కోరుతోందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. తద్వారా ఆ వర్గానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడంతోపాటు వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలో దోహదపడుతుందన్నారు. కులగణన పేరుతో దేశ విభజనకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందంటూ ప్రధాని మోదీ చేసిన ఆరోపణలను ఖర్గే ఖండించారు. ఛత్తీస్గఢ్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. దేశ ప్రజలకు అన్ని విషయాలపై అవగాహన ఉందని, 2024 ఎన్నికల్లో ఇటువంటి ఆటలు సాగవని భాజపాపై విమర్శలు గుప్పించారు.

**వారిది మహిళా వ్యతిరేక విధానం..**

బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ది మహిళా వ్యతిరేక విధానాలని ఖర్గే ఆరోపించారు. ఒకవేళ పేదలు, బీసీలు, మహిళల పట్ల కాషాయ పార్టీకి బాధ్యత ఉంటే.. మహిళా రిజర్వేషన్లను ఇప్పుడే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లోక్సభ, శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ కొత్త చట్టాన్ని 2034కు ముందు అమలు చేయలేరని అన్నారు. 'భరోసే కా సమ్మేళన్' పేరుతో ఛత్తీస్గఢ్లోని రాయ్‌గడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భాజపాపై ఖర్గే నిప్పులు చెరిగారు.

'మరో అంశం ఓబీసీ గణన. ఓబీసీలకు మేమెంతో ప్రాధాన్యత కల్పిస్తాం. నలుగురు కాంగ్రెస్ ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ఆ వర్గానికి చెందినవారే. వెనుకబడిన తరగతుల గణనను చేపట్టాలని కోరుతున్నాం. తద్వారా ఎంతమంది ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారు? అందులో అక్షరాస్యులు ఎందరు? ఎంతమంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు? అనే సమాచారం తెలుస్తుంది. అప్పుడు వాటి ఆధారంగా వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అందుకే వెనుకబడిన, పేదల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

**దర్యాప్తు సంస్థల దుర్వినియోగం..**

ఈడీ, ఐటీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మరోసారి ఆరోపించారు. ప్రజలను హింసించడమే భాజపా 'గ్యారంటీ' అని.. కాంగ్రెస్ మాత్రం ఉద్యోగాలను సృష్టించే హామీలు ఇస్తుందన్నారు. ఇక వివిధ రాష్ట్రాల పర్యటనలను ఆపి.. మణిపుర్ పర్యటన చేయాలని సూచించారు. ఆరు నెలలుగా ఆ రాష్ట్రం అట్టుడుకిపోతున్నా.. మోదీ మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా అక్కడకు వెళ్లే ధైర్యం మోదీ ఎందుకు చేయడం లేదన్నారు.

# రాష్ట్ర ఓటర్లు 3,17,17,389

హైదరాబాద్, అక్టోబర్ 4 (మనం న్యూస్): త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధమైంది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,17,17,389 కాగా, ఇందులో 1,58,71,493మంది పురుషులు, 1,58,43,339మంది మహిళలు, 2557 మంది ట్రాన్స్జెండర్లు ఉన్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా రెండో ప్రత్యేక సవరణ చేపట్టారు. ఆ తర్వాత రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల తుది ఓటర్ల జాబితాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానఅధికారి(సీఈఓ) వికాస్‌రాజ్ బుధవారం ప్రకటించారు. 2023 జనవరితో పోల్చితే తుది ఓటర్ల జాబితాలో మొత్తం 5.8 శాతం ఓటర్లు పెరిగారు. రాష్ట్రంలో 15,338 మంది సర్వీసు ఓటర్లు, 2780 మంది ప్రవాస ఓటర్లున్నారు. 18-19 ఏళ్ల వయసు గల 5,32,990 మంది యువఓటర్లు కొత్తగా నమోదు చేసుకున్నారు. దీంతో 18-19 ఏళ్ల వయస్సు గల ఓటర్ల సంఖ్య 8,11,640కి చేరింది. దీంతో జాబితాలో యువ ఓటర్ల శాతం 2.56 శాతానికి పెరిగింది.

**కొత్త ఓటర్లు 17,01,087 మంది**

ఓటర్ల జాబితా రెండో సవరణలో చివరి గడువు సెప్టెంబర్ 19 నాటికి 57,617 దరఖాస్తులను పరిష్కరించామని, త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో అర్హులైన వారికి ఓటుహక్కు కల్పించామని సీఈఓ వికాస్రాజ్ ప్రకటించారు. కొత్తగా 17,01,087 మంది ఓటర్లు జాబితాలో చోటు పొందగా, 6,10,694 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. 5,80,208 మంది ఓటర్లు పేరు, ఇతర వివరాలు సరిదిద్దుకోవడం లేదా కొత్త చిరునామాకు ఓటు బదిలీ చేసుకున్నారు.

స్త్రీ, పురుష ఓటర్ల మధ్య లింగ నిష్పత్తి 992 నుంచి 998కి మెరుగు పడిందని సీఈఓ వికాస్రాజ్ తెలిపారు. 18-19 ఏళ్ల వయసు గల ఓటర్ల మధ్య లింగ నిష్పత్తి 707 నుంచి 743కి మెరుగైందన్నారు. 80 ఏళ్ల పైబడిన ఓటర్ల సంఖ్య 43,943కి, దివ్యాంగ ఓటర్ల సంఖ్య 5,06,493కి, థర్డ్‌జెండర్ ఓటర్ల సంఖ్య 2557కి పెరిగిందన్నారు.

**ఓటర్ల నమోదుకుఇంకా అవకాశం**

కొత్త ఓటర్ల నమోదు నిరంతరంగా కొనసాగుతుందని, 2023 అక్టోబర్ 1తో 18 ఏళ్లు నిండిన వారు, గతంలో దరఖాస్తు చేసుకోనివారు దరఖాస్తు చేసుకోవచ్చని సీఈఓ వికాస్రాజ్ తెలిపారు. నామినేషన్ల దాఖలుకు 10 రోజుల ముందు వరకు దరఖాస్తు చేసుకుంటే, అర్హులకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పిస్తామన్నారు. https://voters.eci.gov.in/ వెబ్సైట్/ఓటర్ హెల్ప్‌లైన్ యాప్/బీఎల్ఓ ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని, తమ పోలింగ్‌స్టేషన్, పేరు, ఇతర వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఓటర్ల జాబితాలో పొరపాట్లు ఉంటే ఫారం-8 దరఖాస్తు ఆన్లైన్/ యాప్/బీఎల్ఓ ద్వారా సమర్పించాలని సూచించారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఓటరు హెల్ప్‌లైన్ నంబర్ 1950కి సంప్రదించాలన్నారు.

**4లక్షల ఓటర్ల చిరునామాలు మార్పు**

ఒకే ఇంట్లో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే స్వయంగా ఇళ్లకు వెళ్లి ఓటర్లను ధ్రువీకరించే కసరత్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4,15,824 మంది ఓటర్ల చిరునామాలు సవరించారు. 3,94,968 మంది ఓటర్లను ఒకే అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరో కేంద్రానికి, 64,661 మంది ఓటర్లను ఒక అసెంబ్లీ స్థానం నుంచి మరో స్థానానికి బదిలీ చేశారు. ఈఆర్వో నెట్ ద్వారా 73,364 మంది ఓటర్ల చిరునామాలు, ఇళ్ల నంబర్లు సవరించారు. 4605 బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల్లో 757 బృందాలు తనిఖీ చేసి కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణకు 50,907 దరఖాస్తులు స్వీకరించి వారికి ఓటుహక్కు కల్పించాయి.

**రెండేళ్లలో 22 లక్షల ఓటర్ల తొలగింపు**

ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా గత రెండేళ్లలో 22,02,168 మంది చనిపోయిన, డూప్లికేట్, వలస పోయిన ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఇందులో 4,89,574 మంది ఓటర్లు జీహె

**అప్పుడు ఓటర్లు ఇలా...**

గత ఆగస్టు 21న ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 1,53,73,066 మంది పురుషులు, 1,52,51,797 మంది మహిళలు, 2,133 మంది థర్డ్ జెండర్లు మొత్తం కలిపి రాష్ట్రవ్యాప్తంగా 3,06,42,333 ఓటర్లు ఉన్నారు. మరో 2,742 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు, 15,337 మంది సర్వీసు ఓటర్లు ముసాయిదాలో ఉన్నారు. 18-19 వయస్సు కలిగిన యువ ఓటర్ల సంఖ్య 4,76,597. ఓటర్ల జాబితా తొలి ప్రత్యేక సవరణ కార్యక్రమం 2023లో భాగంగా గత జనవరి 5న ప్రకటించిన తుది ఓటర్ల జాబితాలో మొత్తం 2,99,77,659 మంది ఓటర్లు ఉండగా, రెండో సవరణ నాటికి 3,17,32,727 మందికి పెరిగారు.

## యూకే వీసా రేట్లు మరింత ఖరీదు

- వీసా రుసుమును పెంచుతూ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (మనం న్యూస్): బ్రిటన్ ప్రధాని రిషి సునక్ నేతత్వంలోని ప్రభుత్వం వీసా రుసుమును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే అన్ని వర్గాలకు వీసా రుసుము పెంచుతూ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని బ్రిటన్ ప్రభుత్వం తెలిపింది. 6 నెలల వరకు వీసాలు, 2, 5, 10 సంవత్సరాల వీసాలు, ఆరోగ్య వీసాలు మొదలైనవన్నీ ఫీజులను పెంచుతూ నిర్ణయం తీసుకుంది బ్రిటన్ ప్రభుత్వం. నైపుణ్యం కలిగిన కార్మికులు, వలసదారుల వీసా రేట్లు కూడా నేటి నుండి పెంచుతున్నట్లు వెల్లడించింది. అయితే బ్రిటన్ ప్రభుత్వం పెంచిన ఈ వీసా ఫీజు పెంపు భారతీయులతో సహా విదేశీయులందరి కీ వర్తించనుందని బ్రిటన్ ప్రభుత్వం తెలిపింది. బ్రిటీష్ హోమ్ ఆఫీస్ ప్రతినిధి ఈ విషయాన్ని తెలియజేస్తూ, 'చాలా ముఖ్యమైన పబ్లిక్ సర్వీసెస్, పబ్లిక్ సెక్టార్‌కు నిధులు సమకూర్చాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీసా దరఖాస్తులకు రుసుము పెంచడం న్యాయంగా ఉంది' అని బ్రిటన్ ప్రభుత్వం తెలిపింది. అయితే బ్రిటన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా ఆరు నెలల వరకు వీసా రుసుము 15 జీబీపీ (గ్రేట్ బ్రిటన్ పౌండ్) పెరిగింది. అంటే ఈ స్వల్పకాలిక వీసా ధర రూ.1,500 పెరగనుంది. ప్రస్తుతం 100 జీబీపీ ఉన్న ఈ స్వల్పకాలిక వీసా ధర 115 పౌండ్లకు పెరగనుంది. అంటే దాదాపు రూ.11,500 అవుతుంది. ఇంకా, స్టూడెంట్ వీసా ఫీజు 127 పౌండ్లు పెరుగుతుంది. దీనితో పాటు విదేశాల నుంచి విద్యార్థులు బ్రిటన్ సందర్శించడానికి వీసా పొందడానికి 490 జీబీపీ రుసుము చెల్లించాలి. దాదాపు 6 నెలల కంటే ఎక్కువ, 11 నెలల కంటే తక్కువ వ్యవధి గల షార్ట్ టర్మ్ కోర్సులను అభ్యసించే వీసా ఫీజులో ఎటువంటి పెరుగుదల ఉండదు.వీసా ఫీజు పెంపు వివరాలు: కుటుంబం, సెటిల్‌మెంట్, పౌరసత్వ వీసా రుసుము శాతం. 20 శాతం మేర పెరిగింది పని, సందర్శన వీసా రుసుము రూ. 15 శాతం పెరిగింది ఇమ్మిగ్రేషన్ హెల్త్ సర్‌ఛార్జ్ సంవత్సరానికి 1,035 జీబీపీ. ఆరు నెలల వరకు సందర్శన వీసా రుసుము 115 జీబీపీ విద్యార్థి వీసా ఫీజు 490 జీబీపీ ఉంది అయితే 3 సంవత్సరాల కంటే తక్కువ కాలానికి నైపుణ్యం కలిగిన కార్మికులకు ప్రామాణిక స్పాన్సర్‌షిప్ (సర్టిఫికేట్ స్పాన్సర్‌షిప్) వీసా రుసుము 719 జీబీపీ. స్పాన్సర్‌షిప్ 3 సంవత్సరాల కంటే ఎక్కువ ఉంటే ఇమ్మిగ్రేషన్ రుసుము 1,420 జీబీపీ. వీటితో పాటు బ్రిటన్ పౌరసత్వానికి దరఖాస్తు చేసుకునేందుకు ఫీజులు కూడా పెంచారు.

## 'మిస్ టీన్ 'గా మంగళూరు బాలిక..

న్యూఢిల్లీ, అక్టోబర్ 4: ప్రతిష్టాత్మక మిస్ టీన్ సూపర్ గ్లోబ్ ఇంటర్ నేషనల్ 2023 అవార్డును గెలుచుకుంది కర్ణాటక మంగళూరుకు చెందిన బాలిక. దాదాపు 15 దేశాలకు చెందిన 50 మంది పోటీదారులు పాల్గొనగా.. వారందరినీ వెనక్కి నెడుతూ అగ్రస్థానంలో నిలిచింది యశస్విని. థాయిలాండ్ వేదికగా నాలుగు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో పాల్గొన్న యశస్విని.. మిస్ టీన్ 2023 టైటిల్ ను గెలుచుకుంది. 16 ఏళ్ల యశస్విని దేవాడిగా.. సూరత్ కల్ సమీపంలోని కులాయికి చెందిన దేవదాస, మీనాక్షి దంపతుల కుమార్తె. యశస్విని ప్రస్తుతం మంగళూరులోని గోవిందాస్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అయితే, ఇంటర్ ప్రథమ సంవత్సరం పూర్తైన తర్వాత.. సెలవుల్లో మిస్ టీన్ మంగళూరు పోటీలు జరగుతున్నట్లు తెలుసుకుని పాల్గొంది. తొలిసారిగా ఈ పోటీల్లో పాల్గొన్న ఆమె.. రన్నరప్‌గా నిలిచింది. అనంతరం హైదరాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అవార్డును గెలుచుకుంది. ఆ తర్వాత మిస్ అండ్ మిసెస్ టీన్ సూపర్ గ్లోబ్ జూనియర్ మోడల్ ఇంటర్ నేషనల్ పోటీల్లో పాల్గొని.. 15-19 ఏళ్ల కేటగిరీలో కిరీటాన్ని గెలుచుకుంది.


## కలకలం రేపుతున్న ఖలిస్తాన్ నినాదాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4: వన్డే వరల్డ్ కప్‌కు ముందు హిమాచల్ ప్రదేశ్‌లోని ఓ ప్రభుత్వ భవనం గోడలపై ఖలిస్థానీ నినాదాలు కల కలం రేపుతున్నాయి. ధర్మశాలలో జల్ శక్తి డిపార్ట్‌మెంట్ గోడలపై దుండగులు 'ఖలిస్థాన్ జిందాబాద్' నినాదాలు రాశారు. అదేవిధంగా ఖలిస్థాన్ జెండాలను గోడలపై కలర్ పెయింట్ వేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కాంగ్రా ఎస్పీ షాలినీ అగ్నిహోత్రి వెల్లడించారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కాగా, పుష్కరకాలం తర్వాత వన్డే క్రికెట్ వరల్డ్ కప్‌కు భారత్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. రేపటి నుంచే వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లు షురూ కానున్నాయి. ఇక ధర్మశాలలో అక్టోబర్ నెలలో ఐదు మ్యాచ్‌లు జరగబోతున్నాయి. దీంతో ఆయా జట్లు ధర్మశాల చేరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఖలిస్థాన్ నినాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మరోవైపు రంగంలోకి దిగిన పోలీస్ ఉన్నతాధికారులు ఆ గోడలకు రంగులు వేయించారు. అదేవిధంగా ఈ చర్యలకు పాల్పడిన వారికోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పువ్వాడ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 4.27లక్షల చీరలను అన్ని మండల, గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలలో పంపిణి చేస్తున్నారని, ఖమ్మం జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని కులాల పండుగలకు తోఫాలతో పాటు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తు ముందుకు సాగుతోందని తెలిపారు. 250 డిజైన్లతో రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల చీరలు రూ. 354 కోట్లతో చేనేత కార్మికులకు పని కల్పిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో చీరల తయారీ చేసి పంపిణి చేస్తున్నారని అన్నారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించారని 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించారన్నారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయని ఆయన అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో గడచిన 10 ఏళ్లుగా ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తున్నారని అవన్నీ తానే స్వయంగా ప్రతి ఏడాది పంపిణి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభీ, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ, గజ్జెల లక్ష్మీ, సరస్వతి రవి నాయక్, పగడాల శ్రీవిద్య నాగరాజు, శీలంశెట్టి రమా వీరభద్రం, గోళ్ళ చంద్రకళ, దొడ్డా నగేష్, డిఆర్డీఓ విద్యాచందన, ఖమ్మం మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ స్వామి, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసియా క్రీడల్లో అదరగొట్టిన భారత్



- జావెలిన్ త్రో, ఆర్చరీలో రెండు స్వర్ణాలు కైవసం
- 18 స్వర్ణాలతో భారత్ 81కు చేరిన పతకాల సంఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 : ఆసియా క్రీడల్లో భారత్ పతకాల వేట కొనసాగుతోంది. జావెలిన్ త్రో విభాగంలోనే రెండు పతకాలు సొంతం చేసుకున్న భారత్ వంద పతకాలు సాధించాలనే లక్ష్యం దిశగా దూసుకుపోతోంది. 18 స్వర్ణాలతో ఇప్పటివరకూ భారత్ 81 పతకాలను కైవసం చేసుకుంది. అందరి అంచనాలను నిజం చేస్తూ స్టార్ జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా పసిడి పతకాన్ని సొంతం చేసుకుని సత్తా చాటాడు. ఇదే విభాగంలో నీరజ్‌కు గట్టి పోటీ ఇచ్చిన మరో భారత అథ్లెట్ కిశోర్‌కుమార్ జనా రజత పతకం సాధించాడు. అథ్లెటిక్స్ విభాగంలో సత్తా చాటిన భారత అథ్లెట్లు మరిన్ని పతకాలను ఇండియా ఖాతాలో వేశారు. ఫోర్ ఇన్‌టు 400 రిలేలో భారత్ స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. ఆర్చరీ మిక్స్ డ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ–ఓజాస్ డియోటలే జోడి స్వర్ణంతో మెరిసింది. అందరి అంచనాలను నిజం చేస్తూ జావెలిన్ త్రోలో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా 88.88 మీటర్ల దూరం బల్లాన్ని విసిరి పసిడిని ముద్దాడాడు. ఇదే విభాగంలో నీరజ్‌కు గట్టిపోటీ ఇచ్చిన కిశోర్ కుమార్ జెనా కెరీర్ బెస్ట్ నమోదు చేస్తూ రజత పతకం కైవసం చేసుకున్నాడు. 86.77 మీటర్ల దూరం బల్లెం విసిరిన కిశోర్ చివరి వరకూ నీరజ్‌కు గట్టిపోటీనిచ్చాడు. ఆర్చరీ కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ – ఓజాస్ డియోటలే జోడీ బంగారు పతకం సాధించింది. ఫైనల్లో దక్షిణ కొరియా జట్టును 159–158 తేడాతో భారత్ ఓడించింది. ఆసియా క్రీడల్లో ఆర్చరీలో భారత్‌కు ఇది రెండో స్వర్ణపతకం. ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. 4 400 మీటర్ల రీలేలో భారత పురుష అథ్లెట్లు స్వర్ణంతో సత్తా చాటగా ఇదే విభాగంలో మహిళా అథ్లెట్లు రజత పతకం సాధించారు. పురుషుల 5 వేల మీటర్ల ఫైనల్‌లో అవినాశ్ ముకుంద్ సాబలే రజతం పతకం అందుకున్నాడు. 18 నిమిషాల 21.09 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని సాబలే రెండో స్థానంలో నిలిచాడు. ఆసియా క్రీడల్లో సాబలేకి ఇది రెండో పతకం. 3 వేల మీటర్ల పరుగులో అతడు ఇప్పటికే పసిడి గెల్చుకున్నాడు. మహిళల 1500 మీటర్లలో రజతం గెలుచుకున్న హర్మిలన్ 800 మీటర్లలోనూ మరో రజతం సాధించింది. పురుషుల గ్రీకో–రోమన్ రెజ్లింగ్ 87 కేజీల విభాగంలో సునీల్ కుమార్ కాంస్య పతకం సాధించాడు. గ్రీకో–రోమన్ రెజ్లింగ్ విభాగంలో భారత్‌కు పతకం దక్కడం ఇదే తొలిసారి. హాకీలో భారత పురుషుల జట్టు సెమీస్‌లో కొరియాను 5–3 తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లి పతకాన్ని ఖరారు చేసింది. బ్రిడ్జిలో చైనాను మట్టికరిపించి ఫైనల్ చేరిన భారత్ కనీసం రజతాన్ని ఖాయం చేసింది. బాక్సింగ్‌లో ఒలింపిక్ పతక విజేత లవ్లీనా బోర్గోహైన్ రజతంతో సరిపెట్టుకుంది. లవ్లీనా ఓటమితో ఆసియా క్రీడల్లో భారత బాక్సర్ల పోరాటం స్వర్ణ పతకం లేకుండానే ముగిసింది. ఒక రజతం, నాలుగు కాంస్యాలతో భారత బాక్సర్లు మొత్తం 5 పతకాలు సాధించారు. ఆసియా క్రీడల్లో భారత పురుషుల హాకీ జట్టు అదరగొట్టింది. సెమీఫైనల్‌లో దక్షిణకొరియాను 5–3 తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరింది. ఈ మ్యాచ్‌లో ఐదో నిమిషంలో భారత జట్టు తొలి గోల్ చేసింది. అనంతరం 11వ నిమిషంలో మరో గోల్ చేసింది. దీంతో ఈ మ్యాచ్‌లో భారత జట్టు 2–0తో ముందుకు దూసుకెళ్లింది. ఆ తర్వాత 15వ నిమిషంలో భారత్ మూడో గోల్ చేయగా.. 17వ నిమిషంలో దక్షిణ కొరియా తొలి గోల్ చేసింది. ఆ తర్వాత 20వ నిమిషంలో దక్షిణ కొరియా రెండో గోల్ చేసింది. అయితే ఈ సమయంలో భారత్? 3–2తో ముందంజలో ఉంది. ఆ తర్వాత భారత ఆటగాళ్లు దూకుడుగా ఆడి మంచి ప్రదర్శనను చూపించారు. మళ్లీ 24వ నిమిషంలో భారత్‌కు నాలుగో గోల్ వచ్చింది. దీంతో భారత జట్టు 4–2తో ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత దక్షిణ కొరియా మరోసారి ఎదురుదాడికి దిగింది. 42వ నిమిషంలో దక్షిణ కొరియా గోల్ చేసింది. దీంతో స్కోరు 4–3గా మారింది. భారత జట్టు ఆధిక్యం చెక్కుచెదరలేదు. అంతేకాకుండా.. 54వ నిమిషంలో భారత్ ఐదో గోల్ చేసింది. దీంతో మ్యాచ్‌లో భారత జట్టు 5–3తో ముందంజ వేసింది. చివర్లో భారత్.. దక్షిణ కొరియా ఆటగాళ్లకు గోల్స్ చేసే అవకాశం ఇవ్వకుండా.. మంచి ప్రదర్శన చూపించారు. దీంతో భారత జట్టు 5–3తో దక్షిణ కొరియాను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.

## రజత పతకాలతో మెరిసిన అవినాష్, హర్మిలాన్

హాంగ్జౌ: చైనాలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత్కు పతకాల పంట పండుతూనే ఉన్నది. బుధవారం జరిగిన పురుషుల 5000 మీటర్ల పరుగు పందెం ఫైనల్ ఈవెంట్లో భారత్ అథ్లెట్, నాయబ్ సుబేదార్ అవినాష్ సాబిల్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం సొంతం చేసుకున్నాడు. బహ్రెయిన్కు చెందిన బాలివ్ బిర్హాణి యెమతా, అడ్మాసు దవిత్ ఫికాడు వరుసగా బంగారు, కాంస్య పతకాలు నెగ్గారు. ఇక మహిళల 800 మీటర్ల ఫైనల్ ఈవెంట్లో కూడా భారత్కు రజత పతకం దక్కింది. భారత అథ్లెట్ 25 ఏళ్ల బెయిన్స్ హర్మిలాన్ 2 నిమిషాల 3.75 సెకన్ల టైమింగ్తో రేసును పూర్తిచేసి రెండో స్థానంలో నిలవడం ద్వారా రజత పతకాన్ని సొంతం చేసుకుంది. శ్రీలంక అథ్లెట్ దిస్సనాయక ముదియన్సేలాకు బంగారు పతకం, చైనా అథ్లెట్ వాంగ్ చున్యూకు కాంస్య పతకం దక్కాయి. కాగా, ఈ 19వ ఆసియా క్రీడల్లో భారత్ రికార్డు స్థాయిలో పతకాలను సాధించింది. ఇప్పటివరకు భారత్ జకర్తా ఆసియా క్రీడల్లో సాధించిన 70 పతకాలే అత్యధిక పతకాలు కాగా, బుధవారం ఉదయమే ఆ రికార్డు బద్దలైంది. ఇప్పుడు పతకాల సంఖ్య 80కి చేరువైంది. పసిడి పతకాల సంఖ్య 16కు చేరింది. ఇంకా రెజ్లింగ్, జావెలిన్ త్రో, హాకీ, క్రికెట్లో భారత్కు పతకాలు వచ్చే అవకాశం ఉంది.



## నీరజ్ చోప్రాకు గోల్డ్ మెడల్

హాంగ్జౌ: ఆసియా గేమ్స్ 2023లో భారత జావెలిన్ త్రోయర్, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా బంగారు పతకం సాధించాడు. బుధవారం జరిగిన జావెలిన్ త్రో ఈవెంట్లో ఈటెను 88.88 మీటర్ల దూరం విసిరి స్వర్ణం సొంతం చేసుకున్నాడు. భారత్‌కే చెందిన జెనా కిశోర్ కుమార్ ఈటెను 87.50 మీటర్ల దూరం విసిరి రజత పతకం సాధించాడు. తొలి ప్రయత్నంలో నీరజ్ చోప్రా జావెలిన్ను 85 మీటర్ల కంటే ఎక్కువ దూరమే విసిరాడు. కానీ సాంకేతిక లోపంతో ఈ దూరాన్ని లెక్కించలేకపోయారు. దాంతో అతనికి మరో అవకాశం ఇవ్వగా.. 82.38 మీటర్ల దూరమే విసిరాడు. మూడో ప్రయత్నంలో పౌల్ చేసిన నీరజ్ చోప్రా.. నాలుగో ప్రయత్నంలో అత్యధికంగా 88.88 మీటర్ల దూరం విసిరాడు. ఐదో ప్రయత్నంలో 80.80 మీటర్లే విసరగా.. మిగతా బళ్లెం వీరులు ఎవరూ నీరజ్ చోప్రాను అధిగమించకపోవడంతో అతనికే స్వర్ణం లభించింది. కిషోర్ కుమార్ తొలి ప్రయత్నంలో 81.26 మీటర్ల దూరం విసరగా.. రెండో ప్రయత్నంలో 79.76, మూడో ప్రయత్నంలో 86.77, నాలుగో ప్రయత్నంలో 87.54 మీటర్లు విసిరి సిల్వర్ మెడల్ సాధించాడు. జపాన్‌కు చెందిన డీన్ రోడెరిక్ గెన్కి 82.68 మీటర్లతో కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు. పురుషుల 4400 మీటర్ల రిలే టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు బంగారు పతకం దక్కింది. మహిళల 4400 రిలే ఈవెంట్‌లో రజత పతకం దక్కింది. దాంతో భారత్ పత కాల సంఖ్య 83కు చేరింది. 72 ఏళ్ల ఆసియా క్రీడల చరిత్రలో భారత్కు 83 పతకాలు రావడం ఇదే తొలిసారి. గత ఆసియా గేమ్స్‌లో భారత్ 70 పతకా లను సాధించింది. ఈ సారి 100 పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగిన భారత అథ్లెట్ల బృందం ఆ దిశగా దూసుకెళ్తోంది.ఇంకా ఈవెంట్స్ జరగనున్న నేపథ్యంలో సునాయసంగా 100 పతకాలు అందుకునే అవకాశం ఉంది.




## మూడ్ గురించి ప్రశ్న..

### ఇంటర్వ్యూలోంచి లేచి వెళ్లిన హెబ్బా పటేల్




మనం సినిమా

హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటించిన ద గ్రేట్ ఇండియన్ సూసైడ్ అనే వెబ్ సినిమా ఈ నెల అక్టోబర్ 6 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అయ్యేందుకు సిద్ధమైంది. గతంలో తెలిసినవాళ్ళు పేరుతో రిలీజ్ కావలసిన సినిమాను ఆహా కొనుక్కుని ఈ మేరకు పేరు మర్చి రిలీజ్ చేస్తోంది. మదనపల్లెలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. హెబ్బా పటేల్ కీలక పాత్ర పోషించగా రామ్ కార్తీక్, నరేష్, పవిత్రా లోకేష్, జయ ప్రకాశ్ తదితరులు మిగిలిన పాత్రధారులు కాగా ఈ సినిమా ప్రమోషన్లలో పెద్ద ఎత్తున పాల్గొంటోంది హెబ్బా పటేల్. అయితే ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చే క్రమంలో సదరు యాంకర్ అడిగిన ప్రశ్నకు ఫస్ట్ బాగానే ఉన్నానని చెప్పిన ఆమె, ఆ తర్వాత అర్థం కాక అయోమయం ఫేస్ పెట్టి చివరకు హర్ట్ అయ్యి ఇంటర్వ్యూ ఇవ్వలేనని చెప్పి వెళ్లిపోయింది. అయితే ఇది ప్రాంక్ వీడియో కాదని నిజంగా జరిగిందని తెలుస్తోంది. ముందుగా హెబ్బా రాగానే ఈమెను యాంకర్ ఎలా ఉన్నారు అని అడిగి.. 'మీ మూడ్ బాగుందా' అంటూ ప్రశ్నించారు. హా ఓకే అని అంటే యాంకర్ దాన్ని మరింత పొడిగిస్తూ 'మీ మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో, ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో తెలియదు, అందుకే ముందే అడుగుతున్నా, మీతో మాట్లాడొచ్చా అన్న మీనింగ్‌తో మాట్లాడుతున్నా' అని అడిగాడు. హెబ్బాకు అర్థం కాకపోవడంతో.. మీరు ఫ్రీగానే ఉన్నారా.. మీ మూడ్ బాగుందా అని మాత్రమే అడిగానని,అనే సరికి, మూడ్‌తో కనెక్షన్ ఏముందీ ఇది ప్రమోషన్ కదా అని ప్రశ్నిస్తూ.. తాను ఇంటర్వ్యూ ఇవ్వాలని అనుకోవడం లేదని సీరియస్గా లేచి వెళ్లిపోయింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## దీక్షను పూర్తి చేసిన రామ్ చరణ్!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సినిమాల్లో ఎంత స్టైలిష్‌గా కనిపిస్తారో బయట అందుకు భిన్నంగా, చాలా సింపుల్‌గా ఉంటారు. అయ్యప్ప స్వామికి ఆయన పెద్ద భక్తుడు. ప్రతీ సంవత్సరం అయ్యప్ప స్వామి మాలను వేసి దీక్షను తీసుకుంటుంటారనే సంగతి అందరికీ తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆయన అయ్యప్ప దీక్షను తీసుకున్నారు. ఈ దీక్షను ముంబైలో సిద్ధి వినాయక ఆలయంలో పూర్తి చేశారు. రామ్ చరణ్ అచంచలమైన భక్తి విశ్వాసాలకు, నమ్మకానికి ఈ ఆధ్యాత్మిక ప్రయాణం ఓ ఉదాహరణ అని చెప్పొచ్చు. అయ్యప్ప స్వామి దీక్షను పాటించే వారు ఎంత నిష్టగా ఉంటారో, మనం గమనిస్తే అర్థమవుతుంది. ఈ సమయంలో రామ చరణ్ కఠినమైన నియమ నిబంధనలను పాటిస్తారు. అయ్యప్ప మాలతో నలుపు రంగు దుస్తులను ధరిస్తారు. చెప్పులను ధరించరు. సిద్ధి వినాయకుని ఆలయంలోకి వెళ్లిన సమయంలోనూ ఆయన ఇదే నియమాలను పాటించటం అనేది అభిమానులను విశేషంగా ఆకర్షించింది. వారి హృదయాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు చరణ్. అలాగే సిద్ధి వినాయకుని ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. అలాంటి ఆలయంలో రామ్ చరణ్ తన దీక్షను విరమించటం అందరి దృష్టిని ఆకర్షించింది. రామ్ చరణ్ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ దీక్షను చేస్తుంటారు.

## తెలంగాణ ఫ్లేవర్‌తో ఉయ్యాలో ఉయ్యాలా పాట..




నటసింహం, నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్దిలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 19, 2023 న వరల్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుండి ఉయ్యాలో ఉయ్యాల సాంగ్ ను మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. పాట చాలా ఆకట్టుకుంటుంది. అనంత్ శ్రీరామ్ పాటకి లిరిక్స్ రాయగా, ఎస్పీ చరణ్ పాడటం జరిగింది. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్, శ్రీ లీల, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.